ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 05, సెప్టెంబర్ 2022 | 16 పేజీలు

## సేవాలాల్ బంజారా, ఆదివాసి గిరిజన భవన్‌లను పరిశీలించిన మంత్రి సత్యవతి రాథోడ్, ప్రభుత్వ విప్ రేగా



16లో...

# ఇంటింటా.. యముడు

నెట్ వైర్లలో విద్యుత్ ప్రవాహం
ఆదమరిస్తే అంతే సంగతులు
విద్యుత్ స్తంభాలగుండా యథేచ్ఛగా కనెక్షన్లు
పలు ఇళ్లలో టీవీలు, కంప్యూటర్లలో పొగలు





## వినియోగదారుల ప్రాణాలతో వెలాసిటీ చెలగాటం

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** ప్రజల అవసరాలను వ్యాపారంగా మార్చుకొని నెట్ రంగంలో అడుగుపెట్టిన వెలాసిటీ నెట్‌వర్క్ వినియోగదారుల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. పిల్లల నుండి పెద్దల వరకూ ఇంటర్‌నెట్ కనెక్షన్ అత్యవసరంగా మారిన తరుణంలో జిల్లా కేంద్రమైన ఖమ్మంలో ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అందులో భాగంగా 2010 సంవత్సరంలో ఖమ్మంలో తన సేవలను ప్రారంభించిన వెలాసిటీ ఇప్పుడు వినియోగదారుల ప్రాణాలు తీసే సర్వీసుగా మారిపోయింది. ఖమ్మం నగరంలో ఎక్కువ కనెక్షన్లు కలిగిన వెలాసిటీ తన నిర్లక్ష్యం సాక్షిగా ఇంటింటా యముడిలా మారిపోతోంది.



2 లో..



2లో...

## కృష్ణయ్య హత్యపై సిబిఐ విచారణ జరపాలి

పాత్రికేయుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు



2లో...

## కదిలిస్తే కన్నీళ్ళే..

-పెన్షన్,రేషన్ రాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో వృద్ధురాలు
-వితంతు పెన్షన్ కోసం ఎదురుచూపు

# హత్యా సంస్కృతి సమర్థనీయం కాదు



### తాతకు పెట్టిన బొచ్చ తలాపునే ఉంటుంది
### కృష్ణయ్య కుటుంబానికి పొంగులేటి పరామర్శ

ఖమ్మంరూరల్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

హత్యా సంస్కృతి ఏమాత్రం సమర్థనీయం కాదని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఖమ్మంరూరల్ మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఇటీవల మృతిచెందిన తెల్దారుపల్లి గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ నాయకుడు తమ్మినేని కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించారు. కృష్ణయ్య చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు.

2లో...



## టీఆర్ఎస్‌తో పొత్తు.. మునుగోడు వరకే



### వ్యక్తిగత కారణాల వల్లనే తమ్మినేని కృష్ణయ్య హత్య
### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
### మల్లేపల్లిలో కట్టా పుల్లయ్య విగ్రహం ఆవిష్కరణ

కూసుమంచి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

టీఆర్‌ఎస్‌తో పొత్తు మునుగోడు ఉప ఎన్నికల మాత్రమేనని, ప్రజా సమస్యలపై తమ పోరాటాలు నిరంతరం కొనసాగుతాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. తెల్దారుపల్లిలో కృష్ణయ్య హత్య వ్యక్తిగత కారణాల వల్లనే జరిగిందని తెలిపారు. ఆదివారం కూసుమంచి మండలంలోని మల్లేపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కట్టా పుల్లయ్య సంవత్సరీకం సందర్భంగా గ్రామ కేంద్రంలో కట్టా పుల్లయ్య విగ్రహాన్ని

2వ పేజీలో...

## కృష్ణయ్య కుటుంబ సభ్యులతో తుమ్మల భేటి

ఖమ్మంరూరల్ సెప్టెబర్ 4 ప్రభాతవార్త

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం తెల్దారుపల్లి గ్రామంలో తమ్మినేని కృష్ణయ్య కుటుంబసభ్యులతో భేటీ అయ్యారు. ఇటీవల హత్యకు గురైన టీఆర్‌ఎస్ నేత కృష్ణయ్య తుమ్మలకు ప్రధాన అనుచరుడుగా కొనసాగిన విషయం విదితమే. కాగా కృష్ణయ్య హత్య రాజకీయంగా ప్రకంపనలు



2 లో..

## టీఆర్ఎస్‌తో పొత్తు మునుగోడు వరకే

**(మొదటి పేజీ తరువాయి..)**

తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు. విగ్రహ ప్రాంగణ ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన రిబ్బన్‌ను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు శిలాఫలకానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌లు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజేపీ పార్టీ బలపడకుండా అధికారంలోకి రాకుండా ఉండటానికి మునుగోడులో బలంగా ఉన్న తెరాస పార్టీతో పొత్తు పెట్టుకున్నామని, మాతో పాటు సిపిఐ పార్టీ కూడా టిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపిందని అన్నారు. ఈ పొత్తు మునుగోడు ఉప ఎన్నిక వరకు మాత్రమే అన్నారు. తన సోదరుడు తమ్మినేని కృష్ణయ్య హత్య వ్యక్తిగత కారణాల వల్ల జరిగిందని, హత్యా రాజకీయాలకు తమ పార్టీ పూర్తి వ్యతిరేకమని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికకు హత్య కేసు గురించే తెరాసకు మద్ధతు తెలుపుతున్నారన్న విషయం అవాస్తవమని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ కట్టా పుల్లయ్య ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఎంతో మంది పేద ప్రజలకు సహాయం అందించారని అన్నారు. అనంతరం విఆర్ఏలు తమ సమ్మెకు మద్దతు తెలపాలని వినతిపత్రం అందించారు. కాగా ఆయన మాట్లాడుతూ విఆర్ఏలు పోడు భూములు తదితర అంశాల గురించి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చించానని, మరో మారు మీ సమస్యను కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తానని, ఒక వేళ సమస్య పరిష్కారం కాకపోతే ము న్ముందు మీరు చేసే ప్రత్యక్ష పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఉం టుందన్నారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ కార్యదర్శి యడవల్లి రమ ణారెడ్డి, నాయకులు తోటకూరి రాజు, తాళ్లూరి రవి, శీలం గురుమూర్తి, బిక్క సాని గంగాధర్, మల్లేల హన్మంతరావు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కృష్ణయ్య కుటుంబ సభ్యులతో తుమ్మల భేటి

**(మొదటి పేజీ తరువాయి..)**

సృష్టిస్తున్న నేపథ్యంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు కృష్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వస్తున్నారు. ఈ నెల 10న బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించనున్నారు. ఈ నేపథ్యంలో తుమ్మల తెల్దారుపల్లి గ్రామంలో కృష్ణయ్య కుటుంబంతో ప్రత్యేకంగా భేటీ అవటం చర్చానియాంశమైంది. కాగా చనిపోయే వరకు కృష్ణయ్య తుమ్మల అనుచరుడుగా ఉండగా హత్య అనంతరం వారి కుటుంబ సభ్యులలో తాము నమ్ముకున్న పార్టీపై పూర్తిగా విశ్వాసం సన్నగిల్లింది. ఈ నేపథ్యంలో తుమ్మలకు కూడా ఆ కుటుంబం దూరమవుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో తుమ్మల వారితో



ప్రత్యేకంగా భేటీ అవడం ప్రధాన్యతను సంతరించుకుంది. తుమ్మల వెంట సాధు రమేష్‌రెడ్డి, రామసహాయం నరేష్‌రెడ్డి, మద్ది మల్లారెడ్డి, అంబటి సుబ్బారావు, పంతులు నాయక్, టీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇంటింటా యముడు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రధానంగా విద్యుత్ స్తంభాలే తమ వ్యాపారానికి వేదికగా చేసుకున్న సదరు యాజమాన్యం ఆయా స్తంభాల ద్వారానే నగర వ్యాప్తంగా కనెక్షన్లను విస్తరిస్తూ వస్తుంది. అయితే  ఇప్పటి వరకు ఎటువంటి ప్రమాదాలు జరగనప్పటికీ ఇటీవల కురిసిన ఎడతెరిపి లేని వర్షాల అనంతరం వెలాసిటీ నెట్ ద్వారా విద్యుత్ ప్రవాహం జరుగుతుండటంతో ఇప్పటికే పలు ఇళ్లలో టీవీలు, కంప్యూటర్లు కాలిపోయిన విషయం విదితమే. తాజాగా నగరంలో ఈ సంఘటనలు పెరిగిపోతుండటంతో వెలాసిటీ వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు. వారం క్రితం సహకారనగర్‌లోని ఓ ఇంట్లో ఈ వెలాసిటీ పుణ్యమాని ఓ బాలుడికి విద్యుత్‌ఘాతం తగలగా గుట్టుచప్పుడు కాకుండా సదరు యాజమాన్యం బేరాలకు దిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంటింటా యముడిలా ఖమ్మం నగరంలో విస్తరించిన సదరు వెలాసిటీ కనెక్షన్లతో ఇప్పుడు ఏ ఇంట్లో ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. అయితే విద్యుత్ స్తంభాలను తమ స్వంత ఆస్తిగా భావిస్తూ అడ్డదిడ్డంగా వైర్లను లాగుతున్నా సంబంధిత విద్యుత్‌శాఖ నోరు మెదపకపోవడం వల్లే ఇన్ని ప్రమాదాలకు కారణమవుతోంది. సదరు వెలాసిటీ కేబుల్ పుణ్యమాని నిత్యం విద్యుత్ వైర్లు తాకుతూ నిప్పులు పడుతుండటం, ఫ్యూజులు పోయి నగరంలో చీకట్లు అలుముకోవడం సర్వసాధారణమైపోయింది. ఇంత జరుగుతున్నా విద్యుత్‌శాఖకు సదరు వెలాసిటీ యాజమాన్యంపై ఉన్న తెరచాటు ఒప్పందాలేమిటో సామాన్యులకు అంతుపట్టడం లేదు. మరోవైపు వినియోగదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సదరు వెలాసిటీ ప్రొవైడర్లపై జిల్లా ఉన్నతాధికారులు కూడా ఏనాడూ చర్యలకు దిగిన పాపాన పోలేదు. నగరంలో వెలాసిటీ పుణ్యమాని విద్యుత్ ప్రమాదాలు నానాటికీ పెరిగిపోతున్న ప్రస్తుత తరుణంలో ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వినియోగదారులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కదిలిస్తే కన్నీళ్ళే..

**-వృద్ధాప్యంలో పడరాని పాట్లు**

**-భర్త, కొడుకు మృతితో మనోవేదనలో వృద్ధురాలు**

**-పెన్షన్,రేషన్ రాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో సూరమ్మ**

**-వితంతు పెన్షన్ కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూసిన సూరమ్మ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

కట్టుకున్న భర్త .. చేతికి అందవచ్చిన ఒక్కగానొక్క కొడుకు ఇద్దరూ మృతిచెందడంతో వృద్ధురాలైన సూరమ్మ తన భవిష్యత్తు ఏమిటోనని దిగులు చెందుతూ కన్నీళ్ళు పర్వతమవుతున్న తీరు చూస్తే ఎవరికైనా హృదయం కరగాల్సిందే. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని దుమ్ముగూడెం గ్రామపంచాయతీ వర్కషాపు గ్రామానికి చెందిన చెలకాని సూరమ్మ ప్రస్తుతం ములకపాడు గ్రామపంచాయతీ ములకపాడు గ్రామంలో నివాసం ఉంటుంది. గత మూడు సంవత్సరాల క్రితం తన కుమారుడైన రాజు కిడ్నీ సంబంధిత వ్యాధితో మృతిచెందగా గత ఆరు నెలల క్రితం బర్త చెలకాని సుందరయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో సూరమ్మ కష్టాలు అంత ఇంత కాదు. సూరమ్మ ప్రస్తుతం 64 సంవత్సరాల వయస్సుగల వృద్ధురాలు, కోడలి వద్ద తలదాచుకుంటూ ఈ వయస్సులో కూడా కూలీనాలి పనులు చేసుకుంటూ ఆత్మాభిమానంతో బ్రతుకుతుంది. తన భర్త సుందరయ్య మృతిచెందడంతో వింతతు పెన్షన్ కోసం గత మార్చి నెలలో ధరఖాస్తు చేసుకుంది. ఇటీవల ప్రభుత్వం కొత్తగా ఆసరా పెన్షన్‌లను మంజూరు చేయడంతో ఎంతో ఆశగా తనకు కూడా వితంతు పెన్షన్ ప్రభుత్వం మంజూరు చేసిందని ఆతృతతో కొత్తగా మంజూరైన ఆసరా పెన్షన్ జాబితాను జాబితాలో చూపించగా లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేకపోవడంలో అవాక్కయ్యింది. దీంతో సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శిని ఆమె అడగగా మీ పేరు రీవెరిఫికేషన్ కోసం వచ్చిందని, మరలా పూర్తి సమాచారంతో పెన్షన్ మంజూరు కోసం ఉన్నతాధికారులకు పంపిస్తామని కార్యదర్శి ఆమెకు తెలిపింది. ఎంతో ఆశగా ఆసరా పెన్షన్ కోసం ఎదురుచూసినా సూరమ్మకు నిరాశనే మిగిలింది.

**– ఆసరా భద్రత కార్డుకూడా తొలగింపు**

సూరమ్మకు పెన్షన్ విషయంలో రీవెరిఫికేషన్‌కు రాగా భర్త మృతిచెందిన తరువాత నెలలో ఆహార భద్రత కార్డులు కూడా జాబితా నుండి తొలగించారు. ఇదేమిటని ఆమె మీ సేవలో సంప్రదించగా భర్త చనిపోయిన పేరు తొలగించబోయి, సూరమ్మ పేరును తొలగించినట్లు గ్రహించారు. భర్త పేరును ఆహార భద్రత కార్డు ఉన్నా ఆయన మృతిచెందడంతో వచ్చే రేషన్ కూడా ఆమెకు ఇవ్వట్లేదు. దీంతో ఏమి చేయలేని స్థితిలో సూరమ్మ మనోవేదన చెందుతుంది. ఒకపక్క వృద్ధాప్యం, ఒక భర్త, కుమారుడు చనిపోవడం ఆత్మాభిమానంతో బతుకుదామని, ప్రభుత్వం అందించే సహాయంతో వివిధ పథకాలతో తన కాళ్ళపైతాను బ్రతుకుదామని అనుకుంటే అన్ని అర్హతలు ఉన్నా ఇక్క పథకం కూడా తనకు అందకపోవడం పట్ల ఆ వృద్ధురాలి వేదన వర్ణనాతీతం. ఆ వృద్ధాప్యంలో ఆరోగ్యం సరిగా సహకరించక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నెలకు సుమారు రూ.1000 నుండి రూ.1500లు వెచ్చిస్తున్నానని, ఈ వృద్ధాప్యంలో కూడా కూలీ పనులు చేస్తేనే తన జీవితం గడుస్తుందని, కొడుకు అకాల మృతిచెందడంతో కోడలి పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉందని, కోడలు కూడా కూలీ పనులు చేస్తునే తన కుటుంబాన్ని పోషించుకుంటుందని, ఈ సమయంలో ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు తనకు అందితే తనకు ఆసరాగా ఉంటుందని, ఆమె ప్రభాతివార్త ముందు కన్నీటిపర్యంతమైంది. ఏదిఏమైన సూరమ్మకు ప్రభుత్వకాలపై వితంతు, రేషన్, అందకపోవడం, ఐన లోపాలను గుర్తించిన సంబంఇతన అధికారులు చర్యలు చేపట్టి ఆ వృద్ధారాలికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల ప్రజలు కోరుతున్నారు.

## హత్యా సంస్కృతి సమర్ధనీయం కాదు

**(మొదటి పేజీ తరువాయి..)**

తాతకు పెట్టిన బొచ్చ తలాపునే ఉంటుందన్న విషయాన్ని హత్యారాజకీయాలను ప్రోత్సహించే వారు గుర్తించాలని హితవు పలికారు. ఆయన మృతికి కారణమైన వారికి కఠినమైన శిక్ష తప్పకుండా పడుతుందన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, తోట చిన్నవెంకటరెడ్డి, అజ్మీరా అశోక్‌నాయక్, మద్ది కిశోర్‌రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ప్రతాపనేని రఘు, సూతగాని ఉపేందర్, మెండె వెంకటేష్ యాదవ్, పొన్నం సాయి, రమేష్, మహేష్, చారి, యువనేత గోపి, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, చావా శివరామకృష్ణ, నెల్లూరి భద్రయ్య, తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ అశోక్, కొక్కిరేణి ఎంపీటీసీ గుగ్గిళ్ల అంబేద్కర్, కొడాలి గోవిందరావు, ఉమ్మినేని కృష్ణ, దేవరపల్లి అనంతరెడ్డి, ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, వెంకన్న తదితరులు ఉన్నారు.

## కృష్ణయ్య హత్యపై సిబిఐ విచారణ జరపాలి

ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం

టిఆర్ఎస్ నాయకుడు తమ్మినేని కృష్ణయ్య హత్య కేసును సిబిఐకి అప్పజెప్పాలని ఖమ్మం జిల్లా బిజెపి కమిటీ డిమాండ్ చేస్తుంది. ఆదివారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు సన్నె ఉదయప్రతాప్ మాట్లాడారు. గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో హత్యా రాజకీయాలను ప్రోత్సహించకూడదని అన్నారు. తమ్మినేని కృష్ణయ్య హత్యకు సిపిఎం పార్టీకి చెందిన వారే కారకులని కృష్ణయ్య బంధువులు ఆరోపించిన అందున ఈ హత్యను సిపిఎం పార్టీకి చెందిన వారే చేశారని బిజెపి ఆరోపిస్తుందన్నారు. సిపిఎం పార్టీ హత్యా రాజకీయాలు చేస్తూ బిజెపిపై మతతత్వ పార్టీ అని బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ఒకపక్క తమ పార్టీ నాయకుడిని సిపిఎం పార్టీకి చెందినవారు హత్య చేశారని ఆరోపిస్తుండగా అదే పార్టీతో మునుగోడు ఎన్నికల్లో టీఆర్ఎస్ పొత్తు పెట్టుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదివరకు సిపిఎంతో పెట్టుకున్న పార్టీలు కనుమరుగయ్యాయని సత్యనారాయణ అన్నారు. ఇప్పుడు టిఆర్ఎస్ పరిస్థితి కూడా అలాగే అవుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఈనెల 10వ తేదీన తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెల్దారుపల్లి గ్రామానికి వస్తారని, తమ్మినేని కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారని ఆయన చెప్పారు. శాంతియుత పార్టీగా చెప్పుకునే బిజెపి పార్టీ నేతలు తెల్దారుపల్లి గ్రామంలోకి ప్రవేశించేటప్పుడు తమ్మినేని కృష్ణయ్య ఇంటి ముందు బల ప్రదర్శనకు వచ్చినట్లు వచ్చారని ఆయన పేర్కొన్నారు. టిఆర్ఎస్‌తో పొత్తు కేవలం మునుగోడు వరకే ఉంటుందని తమ్మినేని వీరభద్రం ప్రకటించడాన్ని బట్టి చూసినప్పుడు కృష్ణయ్య హత్యకు మునుగోడు పొత్తుకు సంబంధం ఉందనే విషయం స్పష్టం అవుతుందని గల్లా సత్యనారాయణ పేర్కొన్నారు. పాత్రికేయుల సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు గెంట్యాల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

సెప్టెంబర్ 5 టీచర్స్‌డేను పురస్కరించుకొని గురుపూజోత్సవం 2022 సందర్భంగా జిల్లా నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా 16మంది ఎంపికయినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.యాదయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన  వారి వివరాలు ఇలా ఉన్నాయి. కొణిజర్ల, చింతకాని మండలాల ఎంఈవో, జడ్పీఎస్ఎస్ సింగరాయపాలెం గ్రేడ్–2 హెడ్‌మాస్టర్, ఎం.శ్యామ్‌సన్, రఘునాథపాలెం మండలం కోయచెల జెడ్పీఎస్ఎస్ హెడ్‌మాస్టర్ గ్రేడ్–2 జి.అనితదేవి, మధిర మండలం మధిర పట్టణ జీహెచ్ఎస్, సిపిఎస్ గ్రేడ్–2 హెడ్‌మాస్టర్ ఎం.ప్రభుదయాల్, మధిర మండలం మాటూరు జెడ్పీఎస్ఎస్ ఏస్ఏ మ్యాథ్స్ ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, ఖమ్మంరూరల్ మండలం మంగళగూడెం జెడ్పీఎస్ఎస్ ఎస్.ఏ. ఫిజిక్స్ ఉపాధ్యాయులు డి.వి. నర్సింహారెడ్డి, వేంసూరు మండలం వేసూరు జెడ్పీఎస్ఎస్ ఎస్.ఏ సోషల్ ఉపాధ్యాయులు ఎం.సత్యనారాయణ, ఖమ్మంఅర్బన్ మండలం మామిళ్ల గూడెం జి.హెచ్ఎస్ ఎస్.ఏ. ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు ఎస్.రావెళ్ల దేవి, ఖమ్మంఅర్బన్ మండలం ఖమ్మంనగరంలోని నయాబజార్ జి.హెచ్.ఎస్. ఎస్ఏ బయోసైన్స్ ఉపాధ్యాయులు బి.సైదులు, సత్తుపల్లి మండలం సత్తు పల్లి ఎంపీపీఎస్ ఎస్‌జిటి ఉపాధ్యాయురాలు టి.జయశ్రీలు ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపిక కాగా వీరితో పాటు ఖమ్మంఅర్బన్ మండలం బి.కెబజార్ జిపిఎస్ ఎస్‌జిటి ఉపాధ్యాయుడు ఎ.రవికుమార్, నేలకొండపల్లి మండలం బుద్దారం ఎంపియుపిఎస్ ఎస్‌జిటి ఉపాధ్యాయుడు ఐ.సురేష్‌కుమార్, రఘునాథపాలెం మండలం రాంక్యాతండా ఎంపియుపిఎస్ ఎస్‌జిటి ఉపాధ్యా యుడు బి.బాలయ్య, తిరుమలాయపాలెం మండలం ముజాహిద్‌పురం ఎంపీపీఎస్ ఎస్‌జిటి ఉపాధ్యాయుడు ఎస్.జయరామ్, వేంసూరు మండలం వేంసూరు ఎంపీపీఎస్ ఎస్.జి.టి. టీచర్ బి.డి.ఝాన్సీబాయి, ఖమ్మంఅర్బన్ మండలం ఖమ్మం ఎన్ఎస్‌సి కాలనీ జి.హెచ్.ఎస్ తెలుగు ఉపాధ్యాయులు కె.బ్రహ్మం, కొణిజర్ల మండలం బస్వాపురం, టిడబ్ల్యు. ఏహెచ్ఎస్ ఖమ్మం బాయ్స్ హిందీ ఉపాధ్యాయుడు బి.వెంకటేశ్వర్లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. జిల్లా నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వీరిని నేడు ఉపాధ్యాయ దినోత్సవం సదర్భంగా గట్టయ్యసెంటర్ డీపీఆర్‌సి బిల్డింగ్‌లో సాయంత్రం 6గంటలకు సన్మాన కార్యక్రమం ఉంటుందని, కావున ఉపాధ్యాయులు 5గంటలకు వేదికవద్దకు హాజరవ్వాలని డిఈవో తెలిపారు.

# శంషాబాద్ బహిరంగ సభకు తరలి వెళ్ళిన సిపిఐ శ్రేణులు

*భద్రాచలంటౌన్ ప్రభాతవార్త :*

భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభ సందర్భంగా శంషాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు భద్రాచలం నియోజకవర్గం నుండి 250 మంది కార్యకర్తలు శంషాబాద్ బహిరంగ సభక తరలి వెళ్లారు. భద్రాచలం పట్టణంలో బహిరంగ సభకు వెళ్లున్న వాహనాల ఎదురుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహాసభలో భద్రాచలం నియోజకవర్గ సమస్యలపై పలు తీర్మానాలు చేయించి భవిష్యత్తులో రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటాలకు ఈ మహాసభలు వేదిక కానున్నాయి అని బహిరంగ సభకు తరలి వస్తున్న కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో




సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు ఆకోజు సునీల్, ముష్వా వెంటేశ్వరరావు, కుంజా శ్రీనివాస్, బల్లా సాయికుమార్, పెరాల శ్రీను, సుబ్బారెడ్డి, రామిరెడ్డి, ముష్వా రామలక్ష్మి, నర్సింహులు, పోతయ్య, కొంగురు రాము తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలలో యువకులు క్రియాశీలక పాత్ర పోషించాలి

**-జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత**

*సారపాక ప్రభాతవార్త :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాకలోని రైతు వేదిక క్లస్టర్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు సారపాక టౌన్ టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు సోము లక్ష్మీచైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం సమావేశానికి ముఖ్య అతిధిగా బూర్గంపహాడ్ మండలం జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రజలకు తీసుకోవాల్సి న బాధ్యత యువతపైప ఉన్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని అందరికీ తెలిసేలా



గ్రామాలలో యువత బాధ్యత తీసుకోవాలన్నారు. టిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడైనా విధంగా సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతు భీమా, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి అనేక పథకాలు అము చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పోడియం ముత్యాలమ్మ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి, రమణారెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచందర్ రావు, సారపాక టిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీనివాస్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి, ఎర్ర శ్రీను, చిరంజీవి, వెంకటేష్, దాసరి విజమ్ కుమార్, రిక్షా కాలనీ రాజు, విక్రమ్, శశి, మోతే తుమ్మల కిరణ్, సురేష్, కృష్ణ, బొబ్బిలి, బెజ్జంకి కనకాచారి, పోడియం నరేంద్ర, తుపాకుల రవి, కర్రీ కోటేశ్వరావు, అరుణ్ ప్రసాద్, మోహన్, కరెంటు రవి, రంజిత్, గుల్ మహమ్మద్, బెల్లంకొండ రామారావు, ఖాదర్, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో 17వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలంలోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలని లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిదవధిక రిలే నిరాహార దీక్షలు నేటికి 17వ రోజుకు చేరుకున్నాయి. నేడు దీక్షలో పాల్గొన్న వారు మహిళా కన్వీనర్ వెంకటరమణ, ఎస్.కె.గౌస్యబేగం, ఎస్.కే.రహీమున్నీసా, మహాదేవ గోవిందమ్మ, మహిసాక్షి రామసీత, పొదిల రాములు, తోకల లక్ష్మయ్య, బుపల్లి నరసింహారావు, ఎస్.కె.హైమద్, ఫ్రెండ్స్ ఫౌండేషన్ అధినేత నాగరాజు, పేరాల నారాయణమ్మ. శ్యాంకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# రోటరి క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత వైద్య శిబిరం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త :*




ఐటిసి అనుబంధ సంస్థ అయిన రోటరి క్లబ్ ఆఫ్ ఇన్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో సారపాక గ్రామంలో ఐటిసి కమ్యూనిటి హాల్ నందు ఆదివారం పిల్లల కొరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి విజయవాడకు చెందిన ప్రముఖ పిల్లల హస్పిటల్ అయ్ రైయిన్‌బో వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపుగా 250 మందికిపైగా చిన్నారుల ఈ వైద్య శిబిరం ద్వారా లబ్ధి పొందటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఐటిసి యూనిట్ హెడ్ సిదార్ధ మొహంతి విచ్చేసి రోటరి క్లబ్ చేస్తున్న సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరి అధ్యక్షులు టి.సూర్యభాస్కర్ రావు, రోటరి కార్యదర్శి విజయ్ కుమార్, నిఖిల్, శ్యామ్ కిరణ్, పూర్వ రోటరి కార్యదర్శి షేక్ భాషా, మరదన శ్రీనివాస్, హేమ్ కుమార్, శ్రీకారంత్, పవల్లిక, కళ్యాణ్, ఐటిసి మెడికల్ సిబ్బంది, రైయిన్‌బో సిబ్బంది, రోటరి క్లబ్ ఖాదర్ వలి, వెన్సలాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై పెనుభారాన్ని మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ర్యాలీ కార్యక్రమం ఢిల్లీలో రామ్‌లీలా మైదానంలో యువ నాయకుడు రాహూల్‌గాంధీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన ర్యాలీ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, రాష్ట్ర మైనార్టీ విభాగ అధ్యక్షులు అబ్దుల్లా సోహెల్ ఆదేశాల మేరకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా నుండి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహ్మద్‌ఖాన్, బూర్గంపహాడ్ పట్టణ అధ్యక్షులు మందా నాగరాజు, ఖలీల్ ర్యాలీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ .. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం నిరంకుశ వైఖరి వలన ప్రజల ఆర్థిక వ్యవస్థ దిగజారిపోతుందని, నిత్యావసర వస్తువలు ధరలు పెరిగి సామాన్య మానవుడికి బ్రతకడం చాలా కష్టమవుతుందని అన్నారు. ప్రజల వద్ద నుండి అధిక మొత్తంలో పన్నులు వసూలు చేస్తున్నారిన అన్నారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు పెంచి ప్రజలకు పెను భారం మోపుతున్నారని, ఈ చార్జీలు కట్టలేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.

# కృష్ణయ్య హత్యపై సిబిఐ విచారణ జరపాలి

**పాత్రికేయుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు**

*ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం*

టిఆర్ఎస్ నాయకుడు తమ్మినేని కృష్ణయ్య హత్య కేసును సిబిఐకి అప్పజెప్పాలని ఖమ్మం జిల్లా బిజెపి కమిటీ డిమాండ్ చేస్తుంది. ఆదివారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు సన్నె ఉదయప్రతాప్ మాట్లాడారు. గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో హత్యా రాజకీయాలను ప్రోత్స హించకూడదని అన్నారు. తమ్మినేని కృష్ణయ్య హత్యకు సిపిఎం పార్టీకి చెందిన వారే కారకులని కృష్ణయ్య బంధువులు ఆరోపించిన అందున ఈ హత్యను సిపిఎం పార్టీకి చెందిన వారే చేశారని బిజెపి ఆరోపిస్తుందన్నారు. సిపిఎం పార్టీ హత్యా రాజకీయాలు చేస్తూ బిజెపిపై మతతత్వ పార్టీ అని బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ఒకపక్క తమ పార్టీ నాయకుడిని సిపిఎం పార్టీకి చెందినవారు హత్య చేశారని ఆరోపిస్తుండగా అదే పార్టీతో మునుగోడు ఎన్నికల్లో టీఆర్ఎస్ పొత్తు పెట్టుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదివరకు సిపిఎంతో పెట్టుకున్న పార్టీలు కనుమరుగయ్యాయని సత్యనారాయణ అన్నారు. ఇప్పుడు టిఆర్ఎస్ పరిస్థితి కూడా అలాగే అవుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఈనెల 10వ తేదీన తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెల్దారుపల్లి గ్రామానికి వస్తారని, తమ్మినేని కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారని ఆయన చెప్పారు. శాంతియుత పార్టీగా చెప్పుకునే బిజెపి పార్టీ నేతలు తెల్దారుపల్లి గ్రామంలోకి ప్రవేశించేటప్పుడు తమ్మినేని కృష్ణయ్య ఇంటి ముందు బల ప్రదర్శనకు వచ్చినట్లు వచ్చారని ఆయన పేర్కొన్నారు. టిఆర్ఎస్‌తో పొత్తు కేవలం మునుగోడు వరకే ఉంటుందని తమ్మినేని వీరభద్రం ప్రకటించడాన్ని బట్టి చూసినప్పుడు కృష్ణయ్య హత్యకు మునుగోడు పొత్తుకు సంబంధం ఉందనే విషయం స్పష్టం అవుతుందని గల్లా సత్యనారాయణ పేర్కొన్నారు. పాత్రికేయుల సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు గెంట్యాల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.






## శ్రీచైతన్య పాఠశాలలో ఇంగ్లీష్ ప్రాముఖ్యతపై క్లాసులు

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలంలోని చర్ల రోడ్డులో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్ కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా రామచంద్రరావు పాల్గొని ప్రారంభించారు. ఆదివారం నుంచి 100 రోజులపాటు పాఠశాలలో ఇంగ్లీష్ ప్రాముఖ్యతపై ప్రత్యేక క్లాసులు ఉంటాయని, తద్వారా విద్యార్థులకు ఇంగ్లీష్ చదవడం, రాయడం మాట్లాడటం తొందరగా నేర్చుకుంటారని ప్రిన్సిపల్ మధు తెలిపారు.

## తెలంగాణలో పేదలందరికి వైద్యం అందించాలి

**-నలుగురు మహిళా మృతికి బాధ్యత వహిస్తూ**

**మంత్రి రాజీనామా చేయాలి : బీఎస్పీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేదలందరికి రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని బిఎస్పీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు సోడి వీరస్వామి డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలోని ఈ పార్టీ మండల కన్వీనర్ సరియం భీం అధ్యక్షతన బిఎస్పీ ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సోడె వీరస్వామి మాట్లాడుతూ .. ఇటీవల కుటుంబనియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతిచెందారని, మృతిచెందిన మహిళల కుటుంబాలకు రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలం నియోజకవర్గంలో బీఎస్పీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర స్థాపనకు ప్రతి ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ప్రజలు ముందుకు వచ్చి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కో.కన్వీనర్ కంచర్ల, సింహాద్రి, జనరల్ సెక్రటరి కకొడుతూరి రవీంద్రప్రసాద్, కొప్పుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ ఐడీ కార్డులు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఇటీవల రాష్ట్ర ప్రభుత్తవం నూతనంగా మంజూరు చేసిన ఆసరా పెన్షన్‌లను భద్రాచలం ఎమ్మెల్యేలు పొదంగత రెండు రోజుల క్రితం లాంఛనంగా ఐడీకార్డులు అందించారు. అనంతరం అన్ని గ్రామ పంచాయతీల కార్యాలయాల వద్ద లబ్ధిదారులకు ఆసరా ఐడీ కార్డులను స్థానిక ప్రజాప్రతినిధులు అందించారు. చిన్నబండిరేవు గ్రామపంచాయతీ సర్పంచ్ కారం జయమ్మ, ఎంపిటీసీ తెల్లం భీమరాజు ఆదివారం ఐడీ ఆకార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శైలజ రెడిఉమెష్, పలువురు గ్రామవార్డులు, వార్డు మెంబర్‌లు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**-జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.4,32,500 సీఎం రిలీఫ్ కింద మంజూరైన చెక్కులను బూర్గంపహాడ్ మండలం జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత చేతుల మీదుగా పలువురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదల ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతోమంది పేద ప్రజలకు వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందుతుందని, వైద్యం చేయించుకొని ఆర్థిక స్తోమత లేని ప్రజలందరూ సీఎం రిలీఫ్ ఫండ్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకి, స్థానిక ప్రజా ప్రతినిధులకు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పేదల సంక్షేమం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి, రమణారెడ్డి, సొసైటి చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎడమ కంటి ఝాన్సీ, సొసైటి డైరెక్టర్ భూక్య శ్రీను, స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి

**-జతీందాస్ 93వ వర్ధంతిని ఘనంగా నిర్వహిద్దాం : ఆజాద్**

చర్ల, ప్రభాతవార్త :



జతీందాస్ 93వ వర్ధంతి సందర్భంగా సెప్టెంబర్ 13 నుండి 19 వరకు రాజకీయ ఖైదీల విడుదల కొరకు డ్రోన్ దాడులను ఆపాలని నిరసిస్తూ ప్రదర్శనలు, ధర్నాలు చేపట్టాలనే మావోయిస్టు భద్రాద్రికొత్తగూడెం జిల్లా - అల్లూరిసీతారామరాజు జిల్లాల డివిజన్ కార్యదర్శి ఆజాద్ ఆదివారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. విప్లవకారుడు భగత్‌సింగ్ సహచరుడు అమరుడైన జతీందాస్ ఖైదీల హక్కుల కోసం బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడారని గుర్తుచేశారు. ఆనాడు జైలులో కనీస సౌకర్యం కల్పించాలని ఖైదీల న్యాయమైన డిమాండ్‌ల అమలుకై లాహోర్‌జైలులో అమరణ నిరాహార దీక్ష చేస్తూ అనారోగ్యానికి గురై సెప్టెంబర్ 13న శ్వాసవిడిచారని అన్నారు. 63 రోజుల పాటు నిరాహార దీక్షలు చేపట్టిన ఆయన ఖైదీల హక్కుల కోసం చివరి శ్వాస పోరాడారని అన్నారు. ప్రస్తుతం ఏళ్ళ తరబడి జైలులో మగ్గిపోతున్న రాజకీయ ఖైదీలు, కామ్రేడ్‌కిరణ్, సుజాత, దేవా, జిలాల్, కామ్రేడ్ రమేష్, భరత్, జయలాల్‌లను భేషరతుగా విడుదల చేయాలని ఆజాద్ డిమాండ్ చేశారు. వీరితో పాటు అనేకమంది ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, ప్రజాసంఘాల నేతలు విడుదలకై యాక్షన్ హిక్‌ను జయప్రదం చేయాలని అన్నారు. దేశంలో జైళ్ళ పరిస్థితి దుర్భరంగా ఉన్నాయని, ఆహారం, నీరు, పరిశుభ్రమైన వాతావరణం లేక అనేకమంది అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. రాజకీయ ఖైదీల భేషరతు విడుదలకై ఐక్యంగా పోరాడాలని సెప్టెంబర్ 13 నుండి 19 వరకు ప్రజాస్వామిక ప్రగతి శీల జాతి విముక్తి పోరాట శక్తులకు కలుపుకుని కార్మికులు, రైతులు, విద్యార్థులు ఐక్యంగా నిరసన ప్రదర్శనను చేపట్టాలని ఆజాద్ పేరిట పత్రికలకు విడుదలైన లేఖలో పేర్కొని ఉంది.

## వరద బాధితులందరికి వరద సాయం అందించాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తక్షణ వరద సాయం అందరికీ అందలేదని, సాయం విడుదల చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు డి.పున్నంచంద్ ఆదివారం డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బూర్గంపహాడ్ మండలంలో వరద బాదిత గ్రామాల్లో తక్షణవరదసాయం కొందరికే అందిందని, మరో 1400 మందికి రావల్సి ఉందన్నారు. రూ.10వేల ఆర్థిక సాయం అయిన కొంత అండగా ఉంటున్నదని భావిస్తే అది కూడా సకాలంలో దక్కడం లేదని బాధితులు వాపోతున్నట్లు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణ వరదసాయం అందేటట్లు చుడాలని విజ్ఞప్తి చేశారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం

చర్ల, ప్రభాతవార్త :



లింగాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పరవా రమేష్ ఇటీవల ప్రమాదవశాత్తు గోదావరి నదిలో మునిగి మరణించాడు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి డా.తెల్లం వెంకట్రావు రమేష్ కుటుంబసభ్యులకు రూ.8వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. టిఆర్ఎస్ పార్టీ రమేష్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటుందని ఆయన అన్నారు చర్ల టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నక్కినబోయిన శ్రీనివాస్‌యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ ముమ్మినేని అరవింద్, టౌన్ ప్రెసిడెంట్ ముమ్మినేని సత్యసంపన్, సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, బ్రహ్మానందరెడ్డి, తోటమళ్ళ రవి, కొంబతిని రాము, రావుల కిషోర్, కొంగూరి సోమరాజు, గంపల రమేష్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ పంజా రాజు పాల్గొన్నారు.

## మండలంలో విస్తృతంగా పర్యటించిన నవీన్ బాబు

**-పలువురిని పరామర్శించి**

**ఆర్థిక సాయం**

**-చిన్నారులకు రూ.5000**

**సాయంతో పాటు ప్రతినెల**

**రూ.2000 చొప్పున పెన్షన్**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



ఆర్మీ అధినేత ప్రముఖ సామాజికవేత్త నవీన్ బాబు ఆదివారం మండలంలో గాయపడ్డ కళ్యాణ్ అనే యువకుడిని ఆయన పరామర్శించారు. అనంతరం మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన కట్కోజు శశికళ అనే మహిళ ఇటీవల మృతి చెందడంతో ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతురాలు శశికళది నిరుపేద కుటుంబం కావడంతో తల్లిని కోల్పోయిన ఇద్దరు చిన్నారులు ఒక్క సారిగా దీన స్థితిలో ఉండటంతో ఆదివారం చిన్నారుల భవిష్యత్తు కోసం రూ.5000 నగదును వితరణ అందించారు. అలాగే ప్రతి నెల రూ.2000 చొప్పున అందిస్తానని చదువులకు ఖర్చు పెట్టుకుంటానని ఏ అవసరం ఉన్న ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నానని చిన్నారులకు భరోసా ఇచ్చారు. చిన్నారులకు చేయూతనివ్వడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. అనంతరం బూర్గంపహాడ్ చేరుకొని బూర్గంపహాడ్ యువత కోరిక మేరకు వారు ఏర్పాటు చేసినటువంటి వరసిద్ధి వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొమ్మూరు కాలనీ చేరుకుని యువనేత నిమ్మల హరీష్ ఇంట్లో తేనీటి విందు స్వీకరించారు. అనంతరం నాగినేనిప్రోలులోని రజక వీధిలో ముదిగొండ వీరన్న చంచలపు శ్రీనివాస్ రావుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వినాయక మండపం సందర్శించి గణనాధుని పూజలు అందుకున్నారు. అక్కడ యువతతో ముచ్చటించి అనంతరం పాలెం రాజాశేఖర్‌రెడ్డి ఇంటి వద్ద అల్పాహారం స్వీకరించి, అవినీడి నరసయ్య తండ్రిని పరామర్శించారు. సారపాక చేరుకుని యువతతో చర్చించారు. ఈ కార్యక్రమంలో బోనం నాగిరెడ్డి, కందికొండ రెడ్డి, నిమ్మల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కమల్‌రాజు విస్తృత పర్యటన

**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** ఎర్రుపాలెం మండలం మీనవోలు, పెగళ్ళపాడు, ఎర్రుపాలెం, జమలాపురం గ్రామాలలో పలు కుటుంబాల పరామర్శలు, పార్టీ చేరికలు, సీఎం సహాయ నిధి చెక్కులు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీనవోలు గ్రామంలో సొసైటీ చైర్మన్ కుడుముల మధుసూదన్‌రెడ్డి తండ్రి ఇటీవల మరణించడంతో వారి జ్ఞాపకార్ధం ఏర్పాటు చేసినటువంటి నూతన విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం పెగళ్ళపాడు గ్రామంలో షేక్ అబ్దుల్ రహీం తల్లి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. సర్పంచి రాజేశ్వరి భర్త సగ్గుర్తి వెంకటనారాయణ రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వారిని పరామర్శించారు. సగ్గుర్తి కోటేశ్వరరావు అనారోగ్యంతో ఉండడంతో వారిని



పరామర్శించారు. నందిగామ శేషుకుమార్ అనారోగ్యంతో ఉండడంతో వారిని పరామర్శించారు. పెగళ్ళపాడు కాంగ్రెస్ పార్టీ నుండి 30కుటుంబాలు సుమారు 100మంది జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు చేతుల మీద పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో టీఆర్ఎస్ నాయకురాలు సరోజిని మనవడు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారిని పరామర్శించారు. జమలాపురం గ్రామంలో



తుళ్లూరు సీతారామయ్య ఇటీవల మరణించడంతో వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటాన్ని పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తార నాగేశ్వరరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, మాజీ మార్కెట్ చైర్మన్ టీఆర్ఎస్ మండల అధ్యక్షులు చావా రామకృష్ణ, ఎంపీటీసీ కిషోర్, ప్రజాప్రతినిదులు, టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత రమేష్ మృతి

**చింతకాని, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని నాగిలిగుండ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మాజీ మండల అద్యక్షుడు జిల్లా కార్యదర్శి చాట్ల రమేష్ గుండెపోటుతో మృతి చెందారు. మృతదేహానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్దాపకులు మందకృష్ణ మాదిగ ఫోన్ ద్వారా ప్రగాడ సంతాప సానుభూతిని తెలిపారు. మండలంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని పుట్టించిన నేత చాట్ల రమేష్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలలో ఎక్కడా అన్యాయం జరిగిన ముందుండి సమస్యల పరిష్కారం చేసిన మన రమేష్‌ను కోల్పోవడం దళిత కుటుంబాలకు తీరనిలోటుగా భావిస్తున్నామన్నారు. ఏ గ్రామంలో దళితులకు అన్యాయం జరిగిన దాడులు జరిగిన అక్కడ వారిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించేలా చేసిన వ్యక్తి మన రమేష్ అన్నారు. అలాంటి వ్యక్తి లేకపోవడం దళిత వాడలకు తీరనిలోటన్నారు. రమేష్ లేని లోటును పూడ్చలేనన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన విఆర్‌ఏలు



**కూసుమంచి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

స్థానిక పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని విఆర్‌ఏలు ముట్టడించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి విఆర్‌ఏలు క్యాంపు కార్యాలయం ముందు బైఠాయించి సుమారు గంటసేపు నినాదాలు చేశారు. క్యాంపు కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో విఆర్‌ఏల సమస్యలను ప్రస్తావించి పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు. మల్లేపల్లి గ్రామానికి విచ్చేసిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రాన్ని కలిసి సీఎం కేసీఆర్‌తో తమ సమస్యల గురించి చర్చించి వినతిపత్రం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో మనస్తాపానికి గురై మరణించిన ఇద్దరు విఆర్‌ఏలకు సంతాపంగా సమ్మె శిబిరం వద్ద మౌనం పాటించి నివాళులర్పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్ ఏక్ అజీజ్ ,నాలుగు మండలాల అధ్యక్షులు దారా శ్రీనివాసరావు, మెంటం శ్రీను, పసుపులేటి సైదులు, చాంద్‌మియాతో సహా 100 మంది వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం చేసిన సర్పంచ్

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**



వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అజయ్‌తండా గ్రామం నందు ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద ఆదివారం ఆగ్రామ సర్పంచ్ బాణోత్ పార్వతి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం, భక్తులకు ఆమె అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ తేజావత్ నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు బాణోత్ శంకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక క్యాంపును సద్వినియోగించుకోవాలి



**బోనకల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** బీపీ, షుగర్ పేషెంట్లు ప్రత్యేక మెగా క్యాంపును సద్వినియోగించుకోవాలని మేఘశ్రీ హాస్పిటల్ జనరల్, దంత, ఆర్థో వైద్యులు సతీష్‌కుమార్, సోమనపల్లి ఉదయ్‌కిరణ్, బుంగ శిరీషలు కోరారు. బత్తినేని చారిట్రబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తూము ప్రకాష్‌రావు జ్ఞాపకార్ధం మేఘశ్రీ హాస్పటల్‌లో నిర్వహజంచే బీపీ,షుగర్ ప్రత్యేక మెగా క్యాంప్ బీపీ, షుగర్ పేషంట్లకు ఆదివారం విజయవంతంగా ముగిసింది. క్యాంప్‌లో రూ. 100కే నెలకు సరిపడ బీపీ, షుగర్ మందులు అందజేస్తుననన బత్తినేని చారిట్రబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. బీపీ, షుగర్ వ్యాధులతో బాధపడుతున్న వారు వైద్యం కోసం ఖమ్మం, ఇతరత్రా పట్టణాలకు వెళ్ళి వైద్యం చేయించుకోవాల్సిన అవసరం ఉండదన్నారు. బీజేపీ నాయకులు ఏనుగు సుమన్‌బాబు, పీఏసీఎస్ రిటైర్డ్ ఉద్యోగి మేదరమెట్ల నాగేశ్వరరావు, క్యాంప్ నిర్వహకులు ఆకెన పవన్, సాధనపల్లి ఆమర్నాథ్, సహాయకులు యంగల గిరి, రాయల క్రాంతి కుమార్, భవాని,సంధ్య తదితరలు పాల్గొన్నారు.

## లక్ష్మిపురంలో మహా అన్నదానం

**బోనకల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**



మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామంలోని వినాయక నవరాత్రి వేడుకల్లో మహా అన్నదాన ం నిర్వహించారు. అన్నదాన దాతలు తడిసిన తరుణ్‌రెడ్డి, స్వాతి, గుడ్డురి వెంకటేశ్వర్లు, గోవిందమ్మ, వారు లైన్స్ యూత్ కమిటీ వారిచే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామియే కృపకు పాత్రులైనారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుతో గ్రామ ప్రజలు ఆనందం

**బోనకల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** గోవిందాపురం ఏ గ్రామంలో సంవత్సరం కాలంగా లో వోల్టేజ్ కారణంగా రాత్రి సమయాల్లో కరెంట్ రాక ఇబ్బంది పడుతుంటే సర్పంచ్ భాగం శ్రీనువాసరావు పరిషత్ సమావేశంలో విదునయత్ అధికారులు తెలియజేయడంతో 25కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంలో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. సర్పంచ్ శ్రీనువాసరావు మాట్లాడుతూ.... గ్రామంలో కరెంట్ సమస్య ఎప్పుడూ వచ్చిన వెంటనే స్పందించి అధికారులు రాత్రి సమయాల్లో కూడా స్పందించి గ్రామ ప్రజలు ఇబ్బంది పడకుండా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి వచ్చి రిపేర్ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామానికి అడగ్గానే స్పందించి 25కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఇచ్చి కరెంట్ సమస్య లేకుండా చూసినందుకు విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.




## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంఎస్ఆర్

**మధిర, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని అందించే ఉత్తమ ఉపాధ్యాయుని పురస్కారం మండల పరిధలోని మాటూరు ఉన్నత పాఠశాల గణిత బోధకుడు మేడేపల్లి శ్రీనివాసరావు ఎంపికైయ్యారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలకు అనుగుణంగా నిర్విరామంగా కృషి చేస్తూ విద్యార్ధుల్లో గణితంలో భయం పోగొట్టడానికి అధిక సమయం కేటాయిస్తూ ప్రతిభా పోటీ పరీక్షలకు ప్రత్యేక తర్ఫీదునందిస్తూ, ఉన్నత చదువులు చదివే విద్యార్ధులకు కేరీర్‌గైడెన్స్ ఇస్తూ పోటీ పరీక్షలలో రాణించేలా ప్రత్యేక శ్రద్ద వహిస్తూ, ఉపాధ్యాయునిగా మండలంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. శ్రీనివాసరావు ప్రాణాపాయ స్దితిలో ఉన్నటువంటి రోగులకు రక్తదానం చేస్తూ యువతకు స్పూర్తిగా నిలుస్తూ, పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ బాధ్యతాయుతంగా ముందుకు సాగుతుంటారు. ఈయన ఉపాధ్యాయునిగా అందించిన సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయడం జరిగినట్లు ఉపాధ్యాయ వర్గాలు పేర్కొన్నాయి. ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన మేడేపల్లిని ఎంఈవో వై ప్రభాకర్, పాఠశాల హెచ్‌ఎం డి సాయికృష్ణ, మాటూర్ గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## బీజేపీని ఓడించడానికే మునుగోడులో పొత్తు



**చింతకాని, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం టీఆర్ఎస్ పార్టీపై పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ఆదివారం పేర్కొన్నారు. సీపీఎం పార్టీ చింతకాని మండలం ప్లీనరీలో మాట్లాడుతూ.... మద్దతు బీజేపీ పార్టీని ఓడించడం కోసమే మునుగోడులో టీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని పేర్కొన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టి రాష్ట్రంలో బీజేపీ పార్టీ పాగావేయాలని చూస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి జరగలేదని రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేయడం సరైంది కాదని,కాషాయ బీజేపీని రాష్ట్రంలో అడుగు పెట్టనియ్యమన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ ఉద్యమాలు తయారు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మధిర నియోజకవర్గ కన్వీనర్ చింతలచెరువు కోటేశ్వరరావు, సామినేని రామారావు, మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, వత్సవాయి జానకిరాములు, తోటకూర వెంకటనర్సయ్య, గడ్డం రమణ, మునుకుంట్ల సుబ్బారావు, రాచబంటి రాము, కాటబత్తిన వీరబాబు, దేశబోయిన ఉపేందర్, ఆలస్యం రవి, లింగం కోటేశ్వరరావు, మద్దిని బసవయ్య, పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంఈవో

**చింతకాని, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**



జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులను కొణిజర్ల మండలం సింగరాయపాలెం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూనే కొణిజర్ల మండలం ఎంఈవోగా, అదేవిదంగా చింతకాని మండల ఇన్‌చార్జ్ ఎంఈవోగా పనిచేస్తున్నటువంటి మోదుగు శాంసన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేశారు. గ్రామస్దాయి నుండి మండల స్దాయి, జిల్లా స్దాయి వరకు పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న ఉపాధ్యాయుడుగా శాంసన్‌కి మంచి పేరుంది. కష్టానికి తగిన ప్రతిఫలంగా ఉతనతమ ప్రతిభ ఉపాధ్యాయుడుగా ఎంపిక పట్ల మండలంలో పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.




## మొదలైన వినాయక నిమజ్జనాలు

చంద్రుగొండ, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలు ఐదు రోజులు పూజలందుకున్న విగ్రహాలను కకమిటీ సభ్యులు నిమజ్జనానికి సిద్ధమైన చంద్రుగొండ శివారు అయనపాలెం గ్రామం త్రిమూర్తుల దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని కమిటీ సభ్యులు ఆదివారం ఊరేగింపు నర్విహించారు. త్రిమూర్తుల గుడి పక్కనే ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు కమిటీ సభ్యులకు సహకరించి నిమజ్జన కార్యక్రమం పూర్తి చేశారు.

## ముగ్గురు మహిళలను కాటువేసిన కట్లపాము

**- ఒక మహిళ మృతి... మరో ఇద్దరికి వైద్య చికిత్స**

చుంచుపల్లి, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



మండలంలోని పెనగడప పంచాయతీ మూలుగుగూడెం పాలగవాగు గుంపులో విషాదఛాయలు అలముకున్నాయి. శనివారం రాత్రి 12 గంటల సమయంలో ముగ్గురు మహిళలు నిద్రిస్తుండగా కట్లపాము ఆ ముగ్గురిని కాటువేసింది. దీంతో ఇడిమే(20) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. భీమే, రామే అనే ఇద్దరు మహిళలను స్థానికల సమాచారంతో 108 అంబులెన్స్‌లో కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. కాటువేసిన పామును గుర్తించిన స్థానికులు దాన్ని హతమార్చారు.

## గణేష్ మంటపాల్లో టీఆర్ఎస్ నాయకుల పూజలు

సింగరేణి, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:

గణేష్ మంటపాలను టీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు సందర్శించి పూజలు చేశారు. కొత్తగూడెం ప్యూన్‌బస్తీ, రామవరం బర్మాక్యాంప్, రుద్రంపూర్ మార్కెట్ ఏరియా, బ్యారక్ ఏరియాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మంటపాలను సందర్శించారు. గణనాథులకు పూజలు చేసి ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, టీబీజీకేఎస్ నాయకులు ఎండీ రజాక్, చిలక రాజయ్య, సొసైటీ డైరెక్టర్ సకినాల సమ్మయ్య, జక్కుల సత్యనారాయణ, చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ చిరంజీవి, కుమార్, చిన్ని, అశోక్, కన్ని, శివ, బాచీ, ఈశ్వర్, గౌస్, పూర్ణ, సతీష్, దొంగ రామ, ప్రకాష్, రమేష్, శేఖర్, హమీద్‌లు పాల్గొన్నారు.



# అతుకుల ఫ్లెక్సీల మధ్యలో ఆసరా కార్డులు అందజేసిన ఎమ్మెల్యే మెచ్చా

**- సభా వేదికసాక్షిగా ఎమ్మెల్యేను నిలదీసిన ఎంపీపీ**

**- ఆసరా కార్డులు అందజేసి అవతలపడ్డ ఎమ్మెల్యే**

చంద్రుగొండ, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:






రాష్ట్ర ప్రభుత్వ నూతనంగా మంజూరు చేసిన ఆసరా పెన్షన్ల లబ్దిదారులకు ఆదివారం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆసరా కార్డులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడూత... సీఎం కేసీఆర్ ఆసరా పెన్షన్‌తో కార్డులు అందజేసి 10 లక్షల మందికి పైగా ఆదుకున్నాడు అన్నారు. అందులోనే భాగంగా చంద్రుగొండ మండలానికి 890 మందికి ఆసరా పెన్షన్ కార్డులను అందజేయడం జరిగిందన్నారు. అలానే ఆన్‌లైన్ కాక వేరే ఇతర కారణాలతో రాని వారు కూడా మరో వారం రోజుల్లో అందజేస్తామని హామీఇచ్చారు. అశ్వారావుపేట నియోజకవర్గానికి మొదట విడతగా 100 దళిత బందు వస్తే రెండో విడతగా నియోజకవర్గానికి 500 దళితబందు వచ్చినట్లు తెలిపారు. అలానే అర్హులైన అందరికీ వారి సొంత జాగాలోనే మూడు లక్షలతో ఇల్లు కట్టించే కార్యక్రమానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారు అన్నారు. అది కూడా మరికొద్ది రోజుల్లోనే కేసీఆర్ శుభవార్త తెలపబోతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. చంద్రుగొండ మండలాన్ని ఇప్పటికే రెండు కోట్లకు పైగా నిధులతో అభివద్ధి చేశామన్నారు. రాబోయే రోజుల్లో మరింత మండలాన్ని అభివృద్ధి చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. ఇదిలా ఉండగా... తనను పట్టించుకోవడం లేదని సమావేశం సాక్షిగా స్థానిక ఎంపిపి బానోత్ పార్వతి ఎమ్మెల్యేని నిలదీశారు. మీరు టీఆర్ఎస్ పార్టీలో చేరిన నుంచి మండలానికి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ ఏ కార్యక్రమాలు చేసినా నాకు సమాచారం లేకుండా కార్యక్రమాలు చేపడుతున్నారు. నేను టీఆర్ఎస్ పార్టీ గుర్తు మీదనే గెలిచాను. నన్ను ఎందుకు పట్టించుకోవడం లేదంటూ నిలదీశారు. మండలంలో సీసీ రోడ్ల ఉంచి దళితబంద్ వరకు ఎంపికలో నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎలా ఎంపిక చేశారని వేదిక సాక్షిగా సమాధానం ఇవ్వాలని ఎమ్మెల్యేను గట్టిగా నిలదీయడంతో ఎమ్మెల్యే మాత్రం నోరు మెదపకుండా అడిగేది నన్ను కాదులే అన్నట్లుగా ఆసరా కార్డులను అందజేసి అక్కడ నుంచి జారుకున్నాడు. అదిలా ఉండగా అధికారులు ఎమ్మెల్యే ప్రోగ్రాంకు ఏర్పాట్లు చేసే దానిలో సంబంధిత అధికారులు సరైన గౌరవం కల్పించడంలో అధికారులు విఫలమైనట్లు సాక్షాత్తు టీఆర్ఎస్ నాయకులే చర్చించుకోవడం గమనార్హం. నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ కార్యక్రమానికి వస్తున్నారంటే ఆ కార్యాలయానికి వచ్చే దారిలో ఇరువైపులా సున్నం పోసి స్వాగతం పలుకుతారు అలాంటిది సున్నం కాదు కదా సరైన ఫ్లెక్సీ కూడా పెట్టకుండా వేరే మండలాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని వేదికపై ఏర్పాటు చేసి ఆ ఫ్లెక్సీకి కాగితాలతో అతుకులు పెట్టి కార్యక్రమం చేపట్టడంపై స్థానిక ఎమ్మెల్యేపై అధికారులకు ఎంత గౌరవం ఉందో ఈ సమావేశంలో వెనుక ఏర్పాటు చేసి ఫ్లెక్సీ చూస్తే అర్థమవుతుంది ఆ పార్టీ నాయకులు మాత్రం కనీసం కొత్త ఫ్లెక్సీ కూడా ఏర్పాటు చేయకపోవడంపై సంబంధిత అధికారులపై గరంగరంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ పార్వతి, జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, ఎంపీడీవో అనసూర్య, ఎంపీవో తులసీరాం, ఏవో నవీన్‌బాబు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారా బాబు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## గురువుల రుణం మాత్రం తీర్చుకోలేం

కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



కనిపెంచిన తల్లిదండ్రుల రుణమైనా తీర్చుకోవచ్చు కానీ... విద్యాబుద్ధులు నేరిర్పన గురువుల రుణం మాత్రం ఏం చేసినా తీర్చుకోలేమని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇంచార్జి నరాల సత్యనారాయణ అన్నారు. గురువు అంతటి గొప్పవాడు. అజ్ఞానమనే చీకటిని పారద్రోలే వారు కేవలం గురువు ఒక్కరే. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన సేవ ఎన్నో తరాలకు ఆదర్శంగా నిలిచిపోతుందని చెప్పారు. అందుకే సెప్టెంబర్ 5న ఒక గొప్ప ఉపాధ్యాయుడైన రాధాకృష్ణన్ జయంతిని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆయన టీచర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే

ములకలపల్లి, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



మండలంలోని జగన్నాథపురం గ్రామ శివారులో ఉన్న కోటమ్మతల్లి గుడి ప్రాంగణంలో పాల్వంచ ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలను నిర్వహించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలని జిల్లా అధ్యక్షుడు శ్రీనాథరాజు వెంకటపతిరాజు కోరారు. జిల్లా వ్యాప్తంగా అర్హులైన వారికి సబ్సిడీపై రుణాలు ప్రభుత్వం తరపున ఇవ్వాలని, ఫోటో భవనం కోసం 300 గజాల ప్రభుత్వ స్థలాన్ని సమకూర్చాలని కోరారు. అసోసియేషన్ ద్వారా ఏడుగురు ఫోటో గ్రాఫర్లకు ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున అసోసియేషన్ నిధి నుంచి రుణాలు అందించారు. మరో ఆరుగురు సీనియర్ ఫోటో వీడియో గ్రాఫర్లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి బాలకృష్ణ, పామర్తి శోభన్‌బాబు, ఇజ్జాడ మోహన్ జోగారావు, ములకలపల్లి మండల అధ్యక్షుడు ప్రేంకుమార్, పాల్వంచ మండల అధ్యక్షుడు పాలాది అప్పారావు, నామ నరేష్, గంగిశెట్టి నరసింహారావు, లోన్ రికవరీ ఆఫీసర్ రాజారావు, అల్లి రాంబ్రహ్మం, ఎస్‌కే సుభాని, సూర్యనారాయణ, వల్లకాటి సుధాకర్, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు అవసరం

**- పింఛన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే**

ములకలపల్లి, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు అవసరమని ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ములకలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆసరా పెన్షన్ లబ్దిదారుల ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు ఆయన మెమోంటోలు అందజేశారు. అనంతరం సీఎం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ మాట్ల నాగమణి, జెడ్పీటీసీ సున్నం నాగమణి, వైస్ ఎంపీపీ కొదుమూరి పుల్లారావు, సర్పంచ్ భద్రం, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బైట రాజేష్, ఎంపీటీసీ మెహరమని, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, తహసీల్దార్ వీరభద్రం, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంపీఓ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భర్త వేదింపులపై ఫిర్యాదు

సుజాతనగర్, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:

అదనపు కట్నం కోసం భర్త వేదిస్తున్నాడంటూ భార్య సుజాతనగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... టేకులపల్లి మండలం కుంటల్ల గ్రామానికి చెందిన మమతకు రమేష్‌తో వివాహం జరిగింది. పెళ్లైన తరువాత పది రోజుల వరకు తమ కాపురం సాఫీగానే ఉందని, అప్పటి నుంచి అదనపు కట్నం కోసం తనను వేదించే వాడని, లేకపోతే ఇంటి వద్ద ఉండవద్దని నాతో ప్రతీరోజు గొడవ పడేవాడని, పెళ్లి సమయంలో రూ.లక్ష నగదు, 10 తులాల బంగారం, పల్సర్ బైక్ కూడా ఇచ్చారని, అయినా అదనపు కట్నం కావాలంటూ వేదిస్తున్నాడని బాధితురాలు ఆ ఫిర్యాదులో పేర్కొంది. భర్త వేదింపులు తాళలేక పుట్టింటికి వెళ్లిపోయినా అసభ్యకరంగా మెసేజ్‌లు పెడుతూ నన్ను మరింతగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, పూర్తి విచారణ జరిపి న్యాయం చేయాలని ఫిర్యాదు చేసింది.

# మండలంలో 1100 మంది లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**





చుంచుపల్లి, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త: నిత్యం ప్రజల మధ్య ఉండి, ప్రజల సమస్యలు పరిష్కరించే వాడే నిజమైన నాయకుడని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఎన్‌కేనగర్ పంచాయతీలోని కమ్మకల్యాణ మంటపంలో మండలంలోని 18 పంచాయతీల్లో నూతనంగా మంజూరైన సుమారు 1100 మందికి పింఛన్లు కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజలకు సాయం చేసే ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ప్రభుత్వం అని, ప్రజల కష్టాలు తెలుసుకొని కన్నీళ్లు తుడిచే వాడే నిజమైన నాయకుడని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవ చేసేవాడే అసలైన సిసలైన నాయకుడని, కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి కోసం ఆహర్నిశలు శ్రమించడం నాకు చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బాదావత్‌శాంతి, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఈవో బాబురావు, ఎంపీటీసీలు కూసన వీరభద్రం, భూక్యా రుక్మిణి, బోడా శారద, అచ్చా నాగమణి, ఆర్తీ మక్కడ్, ముక్తి సరస్వతి, పరమేష్, సర్పంచ్‌లు, కో ఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన ఆవిర్భావ సభకు తరలి రావాలి

పాల్వంచ, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



సేవాలాల్ సేన 8వ ఆవిర్భావ సభకు అత్యధికంగా తరలి రావాలని మండల అధ్యక్షుడు గుగులోత్ భద్రు నాయక్ అన్నారు. మండలంలోని తోగ్గూడెం పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఆయన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బాదావత్ శ్రీను నాయక్, లాల్‌సింగ్, జర్పుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్ ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

పాల్వంచ, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్ పాల్వంచ అధ్యక్షుడు లయన్ చాట్ల శ్రీనివాసరావు, సతీమణి విజయకుమారి జన్మదినం సందర్భంగా పాల్వంచలోని గుడిపాడు గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. చాట్ల శ్రీనివాసరావు, లయన్ ఆరుద్ర సత్యనారాయణ, ఇంటూరి రవి, పుట్టా నాగేశ్వరరావు, పోట్రు సతీష్, లయన్ కత్తి శ్రీను, బ్రహ్మాచారీ, ఆరెం ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త: జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఆర్‌వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలన తెలిపారు. ప్రజలు వారి సమస్యకు సంబంధించిన అంశాన్ని లిఖిత పూర్వకంగా అందజేయాలని ఆయన సూచించారు. అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## సీపీఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి

**- టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూక్యా మోహన్ రాథోడ్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అనుగుణంగా సీపీఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూక్యా మోహన్‌రాథోడ్ అన్నారు. జిల్లా యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం ధర్నా చౌక్ వద్ద నిర్వహించ తలపెట్టిన నిరాహార దీక్ష శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2014 ఫిబ్రవరిలో పీఎఫ్ఆర్‌డీఏ చట్టం మారిందని, అయినప్పటికీ సీపీఎస్ విధానం ఎడాప్ట్ చేసుకోవాలా లేదా అనే విచక్షణ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని, కానీ కొత్త రాష్ట్రం తెలంగాణలో పాత పెన్షన్ కొనసాగించే అవకాశం ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా 2014లో సీపీఎస్‌ని అమలు జరుపుతామంటూ పీఎఫ్ఆర్‌డీఏతో ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. ఇది తెలంగాణలో ఉన్నటువంటి ఉద్యోగ ఉపాధ్యాయులకు భారగంగా ప్రాణసంకటంగా మారిందని, 30 సంవత్సరాలుగా సర్వీస్ పూర్తి చేసినటువంటి ఉద్యోగికి ప్రభుత్వం పెన్షన్ ఇవ్వడం ఇవ్వకపోవడం అనేది చాలా బాధాకరమని, కానీ ఐదు సంవత్సరాలు పూర్తి చేసినటువంటి ఒక ఎమ్మెల్యే, ఎంపీలకు మాత్రం జీవితాంతం ప్రభుత్వం పెన్షన్ ఇస్తుందని, ఈ వివక్ష సరైంది కాదని, ఉపాధ్యాయులుగా తాము భావిస్తున్నామని అన్నారు.






## వీహెచ్‌పీ ఆధ్వర్యంలో పూజాసామాగ్రి పంపిణీ

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో గణేష్ ఉత్సవ సమితి కొత్తగూడెం ఆధ్వర్యంలో గణేష్ మంటపాల వారికి ఆవునెయ్యి, హోమ ద్రవ్యాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. వేద పండితుల సూచన మేరకు కొత్తగూడెంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం ఈ నెల 9వ తేదీ శుక్రవారం ఉంటుందని ఉత్సవ సమితి అధ్యక్షుడు వందనపు శ్రీధర్ అన్నారు. గణేష్ నిమజ్జన ఆహ్వాన పత్రికలను కొత్తగూడెం గణేష్ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షుడు వందనపు శ్రీధర్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వందనపు శ్రీధర్, కార్యదర్శి దారా రమేష్, కూరా శ్రీధర్, ప్రచార కమిటీ సభ్యుడు కూరపాటి రవీందర్, ఆగుళ్ల సుజాత, యాకయ్య, సిరా చిరంజీవి, లాయర్‌మురళి, ఇట్టబోయిన రాజా, కుడిక్యాల సమ్మయ్య, భాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## మానవ సంబంధాలను బలపర్చేందుకు ఉత్సావాలు దోహదపడాలి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



మానవ సంబంధాలను బలపర్చేందుకు ఉత్సవాలు దోహదపడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని నెహ్రూ బస్తీ, రామాటాకీస్ ఏరియా, మేదరబస్తీ, లెనిన్ నగర్, న్యూ గొల్లగూడెం, కూలీలైన్, బూడిగడ్డ తదితర ప్రాంతాల్లో గణేష్ ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన మంటపాలను ఆయన సందర్శించారు. పూజలు చేశారు. ఈకార్యక్రమంలో నేరెళ్ల శ్రీనివాస్, బాను వెంకట్, అశోక్, దాసరి శ్రీను, లింగేష్, రజిని కుమార్, బాజోజు రవి, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## శాకాంబర అవతారంలో స్వామివారు

పాల్వంచ, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త: మున్సిపాలిటీలోని వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిద్ది విఘ్నేశ్వరస్వామి ఆలయంలో శాకాంబర అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో దర్శనం చేసుకొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. వేద పండితులు నాని శర్మ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ మహిళా సభ్యులు చలువాది రాజ్యలక్ష్మి, కొప్పరపు నాగ, బచ్చు హరీష, ఆడెపు భువన, చిరునోముల నాగ, వసుమతి నిర్మల, ఆంగుళూరి కల్పన, కల్యాణి, దీప్తి, సౌజన్య, కోలాటం శ్రీలక్ష్మి, వారణాసి ధనలక్ష్మి, గుబ్బ దుర్గ, ఇందిరా, మణి, సుష్మ, సంక రమాదేవి, చలువాది ప్రకాష్, బచ్చు శ్రీనివాస్, దాసరి రాము, దోగుపర్తి సతీష్, తాటికొండ సురేష్‌లు పాల్గొన్నారు.



# గురుదేవో భవ...

## - సమాజ నిర్మాణంలో గురువుదే కీలకపాత్ర
## - నేడు ఉపాధ్యాయుల దినోత్సవం





**కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:**

పాఠశాలలేని పల్లెటూరైనా ఉండవచ్చేమోకానీ... ఉపాధ్యాయుడు లేని ఊరు మాత్రం ఉండకూడదు... పాఠశాలకూ, పాఠ్యబోధన ద్వారా ప్రగతిని నిర్దేశించే ఉపాధ్యాయుడికి సంబంధం పాఠశాల ప్రాంగణంతో ముడిపెట్టకూడదు.. ఉపాధ్యాయుడంటే పాఠశాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే వ్యక్తే కానక్కర్లేదు. బ్రతుకుదెరువు కోసం పాఠాలు చెప్పుకునే ప్రతీ వ్యక్తి ఉపాధ్యాయుడే, బ్రతుకు మార్గాన్ని పాఠశాల నుంచి చూపించే ఉద్యోగస్తుడూ ఉపాధ్యాయుడే. ఉపాధ్యాయుడు ఎక్కడివాడైనా ఆయన స్థానం అత్యుత్తమైంది. అనిర్వచనీయమైంది. ఆయన తరగతిలో చెప్పే ప్రతీ పాఠం ఒక సూక్తి వంటిది. అందుకే పాఠాలతో పాటు ఆయన బోధించే సారాంశం, పాఠాలతో ప్రత్యక్ష సంబంధం లేనిదైనా అది విద్యార్థి భవిష్యత్తు మీద పరోక్ష సంబంధాన్ని ప్రగాఢంగా చూపుతోంది. కాబట్టి ఉపాధ్యాయుడి వాక్కుకు అంత శక్తి ఉంది. ఆ శక్తి అనంతమైంది. విద్యార్థి చివరి దశ వరకు అతని వెన్నంటే ఉంటుంది. విద్యార్థి.. సంఘానికి దేహం వంటివాడైతే ఉపాధ్యాయుడు ఆత్మ... అటువంటి ఉపాధ్యాయుడిని ప్రతీ ఏటా సత్కరించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులమీదే కాదు... సమాజం మీద కూడా ఉంది.

మాతృదేవోభవ... పితృదేవోభవ... ఆచార్యదేవోభవ... అన్నారు పెద్దలు. తల్లి, తండ్రి తరువాత స్థానం గురువుదే అని స్పష్టం చేశారు. గురువు అనే పదానికి ప్రత్యేకమైన అర్థముంది. గు-- అంటే చీకటి... రు-- అంటే తొలగించు అని అర్థం. అజ్ఞానమనే చీకటిని తొలగిస్తాడు. కాబట్టి గురువు అనే పేరు స్థిరపడిపోయింది. గు-- అంటే గుహ్యమైంది, తెలియనది... రు-- అంటే దానిని రుచ్యము చేసేది... అంటే ఆ రహస్యమైన దానిని తెలియపర్చేది. ప్రేమ, ఆప్యాయతలకు చిహ్నంగా నిలిచే గురువు విద్యార్థుల కలలను నిజం చేసే ప్రత్యక్ష దైవం. సాక్షాత్తూ భగవంతుడే తనకు మారుగా ఉపాధ్యాయుడిని పంపిస్తే విద్యార్థులు మాత్రం ఆయనను విస్మరించి మార్కుల కోసం, పరీక్షా ఫలితాల కోసం గుళ్లూ, గోపురాల చుట్టూ తిరగడం శోచనీయం. ప్రయత్నం మానవ లక్షణం... విద్యార్థి చేసే ప్రతీ ప్రయత్నానికి గురువు ఆశీస్సులు ఉంటాయి. ఉత్సాహ ప్రోత్సాహాలుంటాయి. గురువు నుంచి వాటిని పొందడం ముందుగా విద్యార్థి కర్తవ్యం. అది అతని బాధ్యత కూడా. బాధ్యతను విస్మరిస్తే భగవంతుడు కూడా ఏమీ చేయలేడనే వాస్తవాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు చెప్పడం వారి బాధ్యత. ఒక కుటుంబం లాంటి సమాజంలో ఎవరు ఏ బాధ్యతను నిర్వహిస్తున్నా గురువు నిర్వహించే బాధ్యత సాటిలేనిది.

### - గురుదేవో భవ...

గురువును దేవడితో సమానంగా చూస్తూ గురుదేవోభవ అనేది భారతీయ సంప్రదాయం. టీచర్లను గౌరవించడానికి కొన్ని దేశాల్లో ప్రత్యేకమైన రోజుల్లో గురు పూజోత్సవాలు నిర్వహిస్తారు. గురు దినోత్సవానికి సెలవు ఇవ్వడం కొన్ని దేశాల్లో సంప్రదాయంగా వస్తోంది. సెప్టెంబర్ 5వ తేదీన మన దేశంలో టీచర్స్‌డే నిర్వహించుకుంటున్నాం. అంటే అది గురుపూజోత్సవం రోజన్న మాట. అది భారత రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు. 1962లో భారత రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రాధాకృష్ణన్ వద్దకు కొంత మంది విద్యార్థులు, మిత్రులు వెళ్లారు. పుట్టిన రోజు వేడుకలునిర్వహించడానికి అనుమతి ఇవ్వాలని వారు రాధాకృష్ణన్‌ను కోరారు. అందుకు సమాధానంగా ఆయన... ప్రత్యేకంగా తన పుట్టినరోజు జరపడానికి బదులు సెప్టెంబర్ 5వ తేదీన టీచర్స్‌డే నిర్వహిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. అదే రోజు గురుపూజోత్సవాలు నిర్వహించుకుంటున్నారు.

దేవుడు... గురువు పక్కపక్కనే ఉంటే నేను మొదట గురువుకే నమస్కరిస్తానని అన్నారు మహానుభావుడు కబీర్‌దాస్.. ఎందుకంటే ఆయన భగవంతుడు అని మొదట తనకు చెప్పింది గురువే కాబట్టి అని వివరించారు. సమాజంలో గురువుకు ఉన్న స్థానం అంత గొప్పది. 'గు' అంటే చీకటి... 'రు' అంటే పోగొట్టేది అని అర్థం. అంటే మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు అన్నమాట... అలాంటి గురువును దైవం కంటే మిన్నగా ఆరాధించే సంస్కృతి మనది. ఏటా సెప్టెంబర్ 5న 'టీచర్స్‌డే'గా నిర్వహించుకుంటాం. ఈ నేపద్యంలో గురువు గొప్పదనం, ఉపాధ్యాయ దినోత్సవం విశిష్టత తెలుసుకుందాం...

మహాభారత కాలం నుంచి శ్రీకృష్ణ పరమాత్మ, అర్జునుడిని సిసలైన గురుశిష్య సంబంధానికి ప్రతీకలుగా కొలుస్తున్నాం. సర్వేపల్లి తనకు కృష్ణుడితో సమానమని జాతిపిత మహాత్మాగాంధీ కీర్తించారు., మీరు నా కృష్ణుడు, నేను అర్జునుడిని.. అన్నారు గాంధీజీ. మీరు నా ఉపాధ్యాయుడు అని కీర్తించారు పండిట్ నెహ్రూ. బహుళా ఈ వ్యాఖ్యల నేపద్యం నుంచే ఆయన పుట్టినరోజును టీచర్స్‌డేగా నిర్వహించాలనే ఆలోచన పుట్టిందేమో...

చాణక్యుడు చేతిలో రూపుదిద్దుకున్న శిల్పం చంద్రగుప్తమౌర్యుడు.. సమర్థ రామదాసు తయారు చేసిన వీరఖడ్గం శివాజీ. రామకృష్ణ పరమహంస అందించిన ఆధ్యాత్మిక శిఖరం వివేకానందుడు. భారతీయ గురుశిష్య శక్తికి వీళ్ల ఉదాహరణలు మాత్రమే. ఆది దేవుడితో మొదలైన గురుపరంపర వేదవ్యాసుడితో సుసంపన్నమైంది. భారతీయ సంస్కృతిలో నేటికీ అది కొనసాగుతూనే ఉంది. సనాతన ధర్మాన్ని పరంపరాగతంగా పరిరక్షిస్తున్న ఆ గురుదేవులను స్మరించుకుంటూ నేటి పిల్లలను పావన నవజీవన బృందావన నిర్మాతలుగా, రాబోవుతరం దూతలుగా తీర్చిదిద్దడానికి ఘనమైన అడుగుల వేద్దాం...

### - గురువు గొప్పతనం

మహాభారతం అరణ్య పర్వంలోని యక్షప్రశ్నల ఇతివృత్తంలోని అంశం.. యక్షుడు మనిషి మనిషీ ఎలా అవుతాడు.? అని ధర్మరాజును ప్రశ్నిస్తాడు. అప్పుడు ధర్మరాజు అధ్యయనం వల్ల గురువు ద్వారా అని బదులిస్తాడు. గురువుకు ఉన్న శక్తి అంతటి గొప్పది. అథర్వణ వేద సంప్రదాయం ప్రకారం చదువు ప్రారంభించే ముందు శిష్యుడు మొదటగా ఇష్టదేవతా ప్రార్థన చేస్తాడు. ఆ తర్వాత స్వస్తినో బృహస్పతిర్ధదాతు అని గురువును స్మరిస్తాడు. దివంగత మాజీ రాష్ట్రపతి కలాం కూడా గతంలో ఉపాధ్యాయుడే. పదవీ విరమణ అనంతరం ఆయన మరలా ఉపాధ్యాయ వృత్తిని చేపడుతుండటం ఉపాధ్యాయ వృత్తి ఔన్నత్యాన్ని, విశిష్టతను తెలియజేస్తుంది. ప్రపంచంలో సార్ అని ప్రతీ ఒక్కరూ సంబోధించతగ్గ ఏకైక వ్యక్తి ఉపాధ్యాయుడు మాత్రమే. దేశాధ్యక్షుడు సైతం సార్ అని సంభోధించాల్సిన ఏకైక వ్యక్తి ఉపాధ్యాయుడు మాత్రమే. సమాజ నిర్మాణంలో కీలకపాత్ర వహించే ఉపాధ్యాయుడి పేరు మీద ఒక ప్రత్యేక రోజుని ఏర్పాటు చేసి ఆ వృత్తిని గౌరవిస్తుండటం మన సంస్కృతిలో నేడు అంతర్భాగమైపోయింది. ఇది ఎంతైనా గర్వించతగ్గ విషయం. ఇది సర్వత్రా వాంఛనీయం. ఆ రోజుని ప్రతీ విద్యాలయంలోనూ ఎంతో ఘనంగా నిర్వహించాలి. ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం ద్వారా వారి సేవలను గౌరవించాలి. వారి ఆదర్శాలను అనుసరించాలి. ఒకప్పుడు బ్రతకలేక బడి పంతులు అనిపించుకున్న వృత్తి నేడు బ్రతుకు కోసం బడి పంతులు అని వేనోళ్ల కీర్తించబడుతుందంటే అందుకు కారణం సంఘ నిర్మాణంలో ఉపాధ్యాయుడు నిర్వహిస్తున్న పాత్రతప్ప మరొకటి కాదు.

### - గురువు ఎలా ఉండాలి...

ఒక గురువు ఎలా ఉండాలో భారతీయ సనాతన ధర్మం స్పష్టంగా సూచించింది. గురువుకు ఉండాల్సిన లక్షణాలు, గురువు గొప్పదనం గురించి స్కంద పురాణంలో వివరించారు. ఈ పురాణంలోని ఉమామహేశ్వర సంవాదం గురుగీతగా ప్రసిద్ధి పొందింది. ఇందులో గురువు అని ఎవరిని పిలవాలి.? ఆయన అవసరం ఏమిటి.? తదితర ఎన్నో విషయాల్ని పరమేశ్వరుడు పార్వతీదేవికి స్వయంగా వివరిస్తాడు. గురువు శాంతంగా ఉండాలి... మంచి వేషం (డ్రెస్సింగ్) ధరించాలి. సదాచారం (ప్రవర్తన) పాటించాలి. మంచి బుద్ధి, మంత్రతంత్రాల (పాఠ్యాంశాలుగా చెప్పుకోవచ్చు)పై చక్కని అభినివేశం ఉండాలి. నిగ్రహ, అనుగ్రహ సామర్థ్యాలు కలిగి ఉండాలి. ఈ లక్షణాలన్నీ గురువుకు ఉండాలని పరమేశ్వరుడు చెబుతాడు. ప్రస్తుత సమాజానికి నిజంగా కావాల్సిన గురువు ఇలాంటి వాడే...



### - ఉపాధ్యాయులు 'సర్వేపల్లి'ని ఆదర్శంగా తీసుకోవాలి: డీఈవో సోమశేఖరశర్మ

జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలల్లో అందరూ నిరుపేద విద్యార్థులు చదువుకుంటున్నారు. వారికి కనీస సామర్థ్యాలను అందించేలా కృషి చేయాలి. తొలిమెట్టు కార్యక్రమాన్ని కూడా జిల్లాలో విజయవంతం చేయాలి. ఉపాధ్యాయుడు లేకపోతే సమసమాజ నిర్మాణం లేదు. భావితరాలకు బంగారుభవిష్యత్తు ఉండాలంటే అది కేవలం టీచర్ వల్లనే సాధ్యమవుతుంది. ఏ వ్యక్తి అయినా ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే అందుకు కారణం ఉపాధ్యాయుడే.

---

# ప్రశాంతంగా జూనియర్ అసిస్టెంట్ రాత పరీక్ష

## - 77,907 మంది అభ్యర్థులు హాజరు
## - పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డైరెక్టర్ పా చంద్రశేఖర్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:**

సింగరేణిలో 177 జూనియర్ అసిస్టెంట్ పోస్టుల కోసం తెలంగాణలోని 8 జిల్లాల్లో ఆదివారం నిర్వహించిన రాత పరీక్షకు ధరఖాస్తు చేసిన వారిలో 79 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ధరఖాస్తు చేసుకున్న మొత్తం



98,882 మందికి వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు జారీ చేయగా వారిలో 90,928 మంది హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోగా అందులో 77,907 మంది పరీక్షకు హాజరయ్యారు., మొత్తం 8 జిల్లాల్లోని 187 పరీక్షకేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు సింగరేణి సంస్థ 200 మందికి పైగా సింగరేణి ఉన్నతాధికారులను చీఫ్ కో ఆర్డినేటర్లుగా, కో ఆర్డినేటర్లుగా నియమించి పరీక్ష సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంది. అన్ని కేంద్రాల్లోనూ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మంచిర్యాల జిల్లాలో 7875 మంది, భద్రాద్రి కొత్తగూడెంలో 12,079 మంది, వరంగల్‌లో 9221, కరీంనగర్‌లో 16286, ఖమ్మంలో 9915 మంది, హైదరాబాద్‌లో 12,672 మంది హాజరుకాగా, అత్యల్పంగా ఆదిలాబాద్ జిల్లాలో 2718 మంది అభ్యర్థులు హాజరయ్యారు. కరీంనగర్ జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను డైరెక్టర్ (పా) చంద్రశేఖర్ స్వయంగా పర్యవేక్షించారు. హైదరాబాద్‌లో జీఎం కో ఆర్డినేటర్ సూర్యనారాయణలు పరీక్షా కేంద్రాలకు వెళ్లి ఏర్పాట్లను సమీక్షించారు.

# హమాలీ, మిల్ వర్కర్స్ పనిభద్రత కోసం ఉద్యమిద్దాం

**- కె.సూర్యం**

**ఘనంగా ప్రారంభమైన హమాలీ 3వ ర్రాష మహాసభ**

**జెండా ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్**





ప్రభాతవార్త ఖమ్మం సెప్టెంబర్ 4

ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం హమాలీ, మిల్స్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 3వ మహాసభ ఆడెపు రామారావునగర్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభ ముందు జెండాను హమాలీ, మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సి.వెంకటేష్ జెండాను ఆవిష్కరించారు. సభ ప్రారంభం ముందు అమరవీరులకు రెండునిమిషాలు మౌనం పాటించారు. ఈ మహాసభ సి.వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రధాన వక్తగా ఇఫ్ట్యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం ప్రారంభ ఉపన్యాసం చేస్తూ దేశంలో 35 కోట్ల అసంఘటిత శ్రమ జీవుల బ్రతుకులకు నేడు భద్రత లేదన్నారు. సామాజిక భద్రత లేదు, ఉత్పత్తి పంపిణీ రంగాలలో పనిచేస్తున్న హమాలీ, మిల్ వర్కర్స్ పనులు నిలిపివేస్తే ఎక్కడి సరుకులు అక్కడే ఉండిపోతాయన్నారు. ప్రజల వద్దకు సరుకులు చేరకపోతే పరిస్థితులు తీవ్ర సంక్షోభంగా మారాతయని అలాంటి ముఖ్యమైన పాత్ర పోషించే శ్రమ జీవులకు సామాజిక భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమయిందన్నారు. ప్రావిడెంట్ ఫండ్ 1952 భవిష్యత్తు భద్రత అనేది 20 మంది పనిచేసే సంస్థలకు పిఎఫ్ అమలు చేస్తున్నారు కానీ వందలాది మంది హమాలీ రైస్ మిల్ కార్మికులు పనిచేస్తున్న చోట పి.ఎఫ్. అమలు చేయడం లేదన్నారు. ఈఎస్ఐ, ఎంప్లాయిమెంట్ ఆఫ్ ఇన్సూరెన్స్ కార్మిక రాజ్య బీమా చట్టం, 1948లో ఈ బీమాచట్టం కార్మికులకు దీమా ఇవ్వడం లేదు కానీ కార్పొరేట్ సంస్థలో పనిచేస్తే వారికి మాత్రం పాలకులు దీమా ఇస్తున్నారన్నారు. నిస్సిగ్గుగా కార్పొరేట్ పన్ను మాఫీలు, బ్యాంకు రుణాల ఎగవేతలకు విచ్చలవిడిగా అవకాశాలు ఇస్తున్నారని విమర్శించారు. 8గంటల పనిగంటలను 12 గంటలకు మార్చటం, 44 కార్మిక చట్టాలను పారిశ్రామిక వర్గాలకు అనుకూలంగా సవరిస్తూ నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకురావటంలో కేంద్రం ముందువరుసలో ఉందిని ఆరోపించారు. అనేక ప్రభుత్వ రంగాలను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మిక సామాజిక భద్రత చట్టం 2008 అనార్గనైజ్డ్ వర్కర్స్ సోషల్ సెక్యూరిటీ యాక్టును పార్లమెంట్ ఆమోదించి 14 సంవత్సరాలు గడుస్తున్నా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ఈ చట్ట ప్రకారం సంక్షేమ బోర్డు ఏర్పాటుపై ఆనాడు ప్రణాళిక ప్రకటించి తిరిగి చట్టాన్ని చాపలోచుట్టి అటకెక్కించారన్నారు. ఈ స్థితిలో పాలకులు కుంభకర్ణుడి నిద్ర వదిలించటానికి హమాలీ, మిల్ వర్కర్స్ సంఘటితం కావాల్సిన సమయం వచ్చిందని దీనికై సంఘటితంగా ఉద్యమించాలని ఐఎఫ్‌టియు అనుబంధ సంస్థ అయిన హహాలీ, మిల్ వర్కర్స్ ఫెడరేషన్ మూడో మహాసభకు పది జిల్లాల నుండి తరలివచ్చిన కార్మికులందరికీ విప్లవ జేజేలు తెలియజేశారు. ఈ మహాసభలో జి.రామయ్య, ఎ.వెంకన్న, ఆవుల అశోక్, డి.శ్రీనివాస్, ఖమ్మం ఎం.నర్సింహులు, మహబూబ్‌నగర్ సుధాకర్, కొత్తగూడెం కె.పాండురంగం, నారాయణపేట ఎం.సాయి బాబా, నాగర్‌కర్నూల్ నర్సింహులు, గద్వాల్ జగన్‌సింగ్, ఆదిలాబాద్ పసునూరి రాజు, వరంగల్ కిరణ్, డి.ప్రసాద్, షేక్ షావలి తదితరులు పాల్గొన్నారు.






## సమీకృత జిల్లా కార్యాలయ భవన నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్

ఖమ్మం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయాల నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదివారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. కలెక్టర్ అన్ని బ్లాకులు తిరిగి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లోరింగ్, ప్లాస్టింగ్ తదితర సివిల్ పనులు పూర్తయినట్లు తెలిపారు. ఫాల్ సీలింగ్, పెయింటింగ్, ఎలక్ట్రికల్ పనులు తుదిదశలో ఉన్నాయని అన్నారు. రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. నిర్మాణ పనులు వెంటనే ఖచ్చితమైన కార్యాచరణతో పూర్తిచేయాలని అన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న కలెక్టరేట్ కార్యాలయం వైద్య కళాశాల నిర్వహణకు కేటాయించినట్లు, ఈ సంవత్సరం తరగతులు ప్రారంభానికి చర్యలు చేపడుతున్నందున పనులు వెంటనే పూర్తిచేయాని ఆయన అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధికా గుప్తా తదితరులు ఉన్నారు.

## 25వ డివిజన్‌లో మహా అన్నదానం

కార్పొరేషన్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



ఖమ్మం నగరంలోని 25వ డివిజన్లో కుమ్మరి బజార్లో గల శ్రీగణేష్ ఉత్సవ కమిటీ 6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గణేషుని మండపం వద్ద ఎలగందుల శ్రీనివాసరావు, వాళ్ల అన్నదమ్ములు దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం శ్రీగణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెబోయిన ఇందిరా నరసింహారావు విచ్చేసి మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీగణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రముఖులు బండారు శ్రీనివాసరావు, చిలకమర్రి శ్రీనివాసరావు, విగ్రహ దాత పిల్లలమర్రి శ్రీను, ఏరువా కృష్ణమూర్తి, ఎర్రగుంట ఉదయ్, చిలకమర్రి పుల్లారావు, ఎలగందుల శ్రీనివాసరావు బ్రదర్స్, అదేవిధంగా కుంకుమ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నగర మేయర్ పునుకొల్లు నీరజ మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన ఇందిరా నరసింహారావులు పాల్గొన్నారు.

## అబ్బురపరిచిన చిన్నారుల నాట్య ప్రదర్శన

ఖమ్మంకల్చరల్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

టీచర్స్‌డే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో విజయ మాధవి సేవ సాంస్కృతిక అకాడమి వారు నిర్వహించిన సాంస్కృతిక నృత్య పోటీలలో ఖమ్మం తరుపున అభినయ రుద్ర నాట్యాలయం విద్యార్థులు అద్భుత నాట్య ప్రదర్శన చేశారు. గురువు కణతల ఫనీల్ ఆధ్వర్యంలో శిష్యబృందానికి సిద్ధేంద్రయోగి పురస్కారం బహుకరించటం జరిగింది. ఈ సందర్భంగా నాట్య గురువు కణతాల ఫనిల్‌కు గురుబ్రహ్మా అవార్డుతో సత్కరించారు. ఖమ్మం చిన్నారుల ఉత్తమమైన ప్రదర్శనకిగాను ఈ అవార్డుతో సత్కరించారు. నాట్యకారులు వి.కె.నయోనిక, కమలిక, రిధి, త్రిషిక, మోక్షశ్రీ, కేతిక, వెరన్య, శ్రావిక, జయకీర్తనలు అద్భుత ప్రతిభను కనబర్చారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి మొత్తం 8 టీమ్‌లు పాల్గొన్నారు. ఖమ్మం టీమ్‌కు సిద్ధేంద్రయోగి పురస్కారంతో సత్కరించారు. ముఖ్య అతిథులుగా నాట్యకళా మయూరి ప్రసన్న రాణి, సినీనటి రాగిణి, క్లాసికల్ సంగీత గురువు సువ్వడ రమేష్, సందీప్‌కుమార్ ఉన్నారు.



## ద్వారక గణేష్ ఉత్సవ కమిటీ మహా అన్నదానం

కార్పొరేషన్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 53వ డివిజన్ గట్టయ్యసెంటర్‌లో ద్వారక గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ శ్రీవిద్యనాగరాజు, మంత్రి వ్యక్తిగత కార్యదర్శి కిరణ్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత ఇటికాల విశ్వనాథచారి, వజ్రమ్మ దంపతులు నిర్వాహకులు వసంతరావు, నాగరాజు, హరినాథ్, బాబు, శ్రీనివాస్, బ్రహ్మం, రామకృష్ణ, ఉపేంద్రచారి, సుడా జేపిఓ ఇటికాల భాస్కర్‌లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**యు.ఎస్.పి.సి డిమాండ్**

ఖమ్మం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



స్థానిక ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదురుగా గల ధర్నా చౌక్‌లో ఉపాధ్యాయుల సామూహిక దీక్షలను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) రాష్ట్ర నాయకులు ఎస్.కె.షౌకత ˘అలీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు జరపాలన్నారు. అదేవిధంగా 317 జి.ఒ బాధితుల అప్పీళ్ళన్నింటిని పూర్తిచేయాలని, సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ఉన్న ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ఆలోపు విద్యావాలంటీర్లను నియమించాలన్నారు. పాఠశాలలో సర్వీస్ పర్సన్‌లను నియమించాలని కె.జి.బి.వి. మోడల్ స్కూల్స్, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని యు.ఎస్.పి.సి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, సి.హెచ్. దుర్గాభవాని పి.నాగిరెడ్డిలు డిమాండ్ చేశారు. జిల్లా యుఎస్‌పిసి స్టీరింగ్ కమిటీ నాయకులు జి.వి.నాగమల్లేశ్వరరావు, వి.వెంకటేశ్వరరావు, ఎన్.రామకృష్ణ జి.యాదగిరి అధ్యక్షతన జరిగిన సామూహిక దీక్షా శిబిరంలో రాష్ట్ర నాయకులు మాట్లాడారు. సూపర్ న్యూమరరీ పోస్టులైన ఎంఈవో, డీఈవో ఖాళీలను గత 15 సంవత్సరాలుగా భర్తీ చేయలేదని, గత 7 సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వకపోవడం వలన పాఠశాలలు అనేక ఖాళీలతో ఇబ్బందుకు గురవుతున్నాయన్నారు. స్థానికత అంశంపై కొట్లాడి తెలంగాణ తెచ్చుకుంటే ఆ స్థానికత అంశమే లేకుండా జి.ఒ.నెం.317 తీసుకొచిచ ఉపాధ్యాయుల జీవితాలను అతలాకుతలం చేశారని, స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, జి.ఒ.నెం.317 అప్పీళ్ళను పరిష్కరించాలని, 13 జిల్లాల్లో నిలుపుదల చేసిన స్పౌజ్ బదిఈలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.

## అన్నదానం మహాదానం - ఆర్జేసీ కృష్ణ

ఖమ్మంకల్చరల్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మంనగరంలోని పిసికెతోట ప్రాంతంలో శ్రీకాణిపాక సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్.బి.ఐ.టి., ఆర్జేసీ విద్యాసంస్థల అధినేత గుండాల కృష్ణ ప్రారంభించారు. తొలుత కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ప్రతేయక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాత గుండాల అప్పారావు, కమిటీ సభ్యులు దిగ్గజర్ల వెంకన్న, కోయల వీరభద్రం, ఐలేష్ కొండలరావు, సూర్యం, నరేందర్‌రెడ్డి, తోట రంగారావు, పుల్లారావు పాల్గొన్నారు.




# మణుగూరులో సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్04:

మణుగూరు పట్టణంలోని తెలంగాణ భవన్ టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో దళితులు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎస్టీ సెల్ విభాగంగా ఆధ్వర్యంలో గిరిజనులు ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ప్రతి నియోజకవర్గంలో 500మందికి దళిత బంధు పథకం వెంటనే అమలు చేయాలని, పోడు భూముల సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడంతో హర్షం వ్యక్తం చేస్తూ దళితలు, గిరిజనులు కేసీఆర్‌కు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సకిని బాబురావు, చందాహరికృష్ణ, ప్రభుదాసు, పప్పుల ప్రసాద్, రంగయ్య, రమ, సుజాత, రాజ్‌కుమార్, రమేష్, సృజన్, లక్ష్మయ్య, ముసలయ్య, సారయ్య, సుమలత, సులోచన, చిన్నక్క, చిట్టమ్మ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.





## నేడు మండలంలో పర్యటించనున్న పొంగులేటి

అశ్వాపురం, సెప్టెంబర్03, ప్రభాతవార్త.



ఖమ్మం మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం మండలంలో పర్యటించనున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొంటారని, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## రాష్ట్ర మహాసభలకు భారీగా తరలిన సీపీఐ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్04:



భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర మహాసభలకు ఆదివారం పినపాక నియోజకవర్గం నుంచి సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈనెల 4 నుంచి 7 వరకు హైదరాబాద్ శంషాబాద్‌లో సీపీఐ రాష్ట్ర మహాసభలకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తొలిరోజు బారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నందున పెద్ద సంఖ్యంలో మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకగూడెం, భూర్గంపాడు, గుండాల. ఆళ్లపల్లి మండలాల నుంచి ప్రత్యేక బస్సుల్లో బయలుదేరారు. మణుగూరు పట్టణంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి జెండా ఊపి బహిరంగకు బయలు దేరి వెళ్లారు. మున్నా లక్ష్మీకుమారి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, ఎస్కే సర్వర్, తోట రమేష్, అక్కి నర్సింహారావు, వీరయ్య, సురేందర్, వెంకటన్న, రాజబాబు, కోటయ్య, బాడిస సతీష్, రాములు, లింగస్వామి పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్04:



మణుగూరు పట్టణంలోని తెలంగాణ భవన్ టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మణుగూరు పట్టణంలోని ఆదర్శనగర్‌కు చెందిన ఎం. లక్ష్మీసుజాతకు రూ33వేలు, మణుగూరుకు చెందిన పి. మాధవికి 24వేలు, లెనీన్‌నగర్‌కు చెందిన ఎస్కే అసిస్‌జానీ రూ. 26వేలు, సుందరయ్యనగర్‌కు చెందిన కె. వెంకటరాజుకు రూ18వేలు, శివలింగాపురంకు చెందిన జే. కోటేశ్వరరావుకు రూ. 60వేలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి నవీన్, వేముల లక్ష్మయ్య, రమణ, ఆవుల నర్సింహారావు, గణేష్, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

# ఎందుకింత నిర్లక్ష్యం ..?

**పొంచి ఉన్న ప్రమాదం**

**సర్వసభ్య సమావేశంలో**

**చర్చించినా కదలని పనులు**

కరకగూడెం, ప్రభాతవార్త:

మండల పరిధిలోని భట్టుపల్లి జిల్లాపరిషత్ ఆశ్రమపాఠాశాల వద్ద ప్రధాన రహదారి కి రోడ్డుకు ఇరు వైపుల పైపులు వేశారు. కాని వాటికి మరమత్తులు చేయండంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. గత రెండు నెలలుగా పనులు ముందుకు సాగాటం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్కడే పాఠశాల, అందులో మూల మలుపు

కావడంతో తీరా దగ్గరకి వచ్చేవరకు ప్రమాధం పొంచిఉన్న సంగతి వాహన దారులకు అర్థం కాదు, ఆ రహదారి పైనుండి రోజు పదుల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. రాత్రి సమయాల్లో ఇక చెప్పనక్కర లేదు, బయ్యారం నుండి వరంగల్ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇదే మార్గం కావటంతో అవస్థలు తప్పటం లేదు. సమస్య పరిష్కారానికి పాలకులు. అధికారులు ఎవరు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు అక్కడ మరమత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**అధికారుల దృష్టిలో ఉంది**



ఎంపిడివో శ్రీను కరకగూడెం

భట్టుపల్లి పాఠశాల వద్ద ప్రధాన రహదారిపై పైపులు వేసి వదిలేసిన మాట వాస్తవమే, అక్కడ మిషన్ భగీరధ మెయిన్ లయిన్‌తో పాటు, ఆర్అండ్‌బి రహదారి ఉండటం వలన పనులు ముందుకు సాగటం లేదు సంబందిత అధికారులకు సమాచారం ఇచ్చాం వారి నుండి అనుమతి రాగానే సంబదిత అధికారుల సమన్వయంతో పనులు పూర్తి చేస్తాం.

## కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కరకగూడెం, ప్రభాతవార్త:

కరకగూడెం మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య ఆద్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి ఆదివారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల సోమయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకం క్రింద నియోజకవర్గానికి మరో 500 యూనిట్లు కేటాయిస్తానని ప్రకటించిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేగా కాళిక, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

అశ్వాపురం, సెప్టెంబర్04, ప్రభాతవార్త.



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఆదివారం మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. మామిళ్ళవాయిలో ఎన్ గోవర్ధన్‌కు 60000, గొందిగూడెంకొత్తూరుకు చెందిన బండ్ల బాబూరావుకు 21000, అశ్వాపురంకు చెందిన ఎస్కే ముంతాజ్‌కు 46000, అమెర్దా పంచాయితీలో నాగరాజుకు 14000, సావిత్రికి 13000, శ్రీనుకు 15000, ఎన్ పుష్పనాధ్‌కు 20000రూపాయల చెక్కులను లబ్దిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్‌కుమార్, యువజనవిభాగం ఉపాధ్యక్షులు లంకెల రమేష్, చిలకా వెంకటరామయ్య, మండల యవజన విబాగం అధ్యక్ష, కార్యదర్శులు గద్దల రామకృష్ణ, కోరెం రామారావు, తుమ్మలచెరువు ఎంపీటీసీ తాటి పూజిత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గొర్రెముచ్చు వెంకటరమణ, యువజన నాయకులు నజీర్‌షోను, మోదుగు వంశీ, ఇరుగు నాగరాజు, పసుల శివకృష్ణ, మల్లె సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు





**- వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు**

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులో ఆదివారం గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 3,4,7,11,13,16,17,18,20,22 వార్డుల్లో జరిగిన గణనాథుని అన్నదాన కార్యక్రమాల్లో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మండపంలో అన్నదాన కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమీషనర్ అంకు షావలి, ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, పలువురు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.






## కొత్త ఓసీ భూనిర్వాసితులకు 2013 చట్టం అమలు చేయాలి

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియాలోని పూసపల్లి ప్రాంతంలో కొత్త ఓసీలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 కేంద్ర ప్రభుత్వ నిర్వాసితుల చట్టం అమలు చేస్తూ ప్యాకేజీ ఇవ్వాలని సీపీఎం ఇల్లెందు మండల కార్యదర్శి అబ్దుల్ నబి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక 21 పిట్ ఏరియాలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. కొత్త ఓసీలో 22 హెక్టార్ల భూమికి చెందిన రైతులకు, విజయలక్ష్మినగర్‌లో ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు అన్యాయం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం, అధికారులు ప్రతి ఒక్కరికీ అంచనా కట్టి ప్యాకేజీ వర్తింప చేయాలని ఆయన కోరారు. ప్యాకేజీ చెల్లించకుంటే సీపీఎం పార్టీ నిర్వాసితుల పక్షాన ఉండి ప్రతి ఒక్కరికీ ప్యాకేజీ వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీను, రవి, రమేష్, కృష్ణ, మురళి, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర మహాసభలకు భారీగా తరలిన కార్యకర్తలు

అశ్వాపురం, సెప్టెంబర్04, ప్రభాతవార్త.




ఈ నెల 4నుండి7వరకు శంషాబాద్‌లో జరిగే సీపీఐ రాష్ట్ర మూడవ మహాసభలకు ఆదివారం మండలంనుండి కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. మండలకేంద్రం నుండి బయలుదేరిన బస్సును, కార్లను పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు కమటం వెంకటేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, మండల సహాయకార్యదర్శులు వేల్పుల మల్లికార్జున్, కొండపర్తి ప్రసాద్, కార్యవర్గసభ్యులు ముత్తబోయిన వెంకటేశ్వర్లు, దంతాల జగదీష్, రాయపూడి రాజేష్, మెలాపురం సురేందర్‌రెడ్డి, కొండ కృష్ణ, మోత్కూరు బాబూరావు, మల్లెబోయిన లింగయ్య, చెలికాని శ్రీనివాస్, ఎడల్లి కమలాకర్, అక్కినపల్లి నాగేంద్ర, ఈసంపల్లి పవన్‌సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

ములకలపల్లి, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితారావు ఆదేశాల మేరకు ములకలపల్లి మండలంలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెంచిన గ్యాస్, నిత్యావసర ధరలు వెంటనే తగ్గించాలని కోరారు. నిత్యావసర ధరలు తగ్గించాలని ప్లకార్డులు పట్టుకొని నినదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బూరుగుపల్లి పద్మశ్రీ, దేవీప్రసన్న, సున్నం నాగమణి, తాండ్ర ప్రభాకర్‌రావు, పుష్పాల హనుమంత్, అంజుం, ఖాదర్‌బాబ, జహీర్, పాలకుర్తి రత్నభూషనం, గుంటూరు ముత్తయ్య, కోండ్రు రవి, గుర్రం కృష్ణ, పోడియం వెంకటకృష్ణ, తుర్సం చిట్టిబాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభకు భారీగా తరలిన సీపీఐ శ్రేణులు

సుజాతనగర్, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలు ఈ నెల 4,5,6,7 తేదీల్లో హైదరాబాద్ శంషాబాద్‌లో జరుగుతున్న సందర్భంగా, ఆ మహాసభలకు సుజాతనగర్ సీపీఐ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మహాసభకు బయల్దేరుతున్న వాహనానికి సీపీఐ మండల కార్యదర్శి భూక్యా దస్రు, సంయుక్త కార్యదర్శి కొమారి హనుమంతరావు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల రాములు జెండా ఊపి ప్రారంభించారు. నాయకులు వేల్పుల భాస్కర్, పొదిల శ్రీనివాస్, కత్తి వెంకన్న, కొమారి కృష్ణ, భూక్యా కృష్ణ, తెల్లం కృష్ణ, భూక్యా మంగ్యా, భాగం శేషభూషణం, దొడ్డ వెంకన్న, ఎట్టి వెంకటేష్, శీల పోగు సురేష్, కోటేష్, ప్రాతప్ పాల్గొన్నారు.

## నేడు ఆసరా పింఛన్లు పంపిణీ

సుజాతనగర్, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:

మండలంలోని అర్హులైన లబ్దిదారులకు కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే చేతుల మీదుగా సోమవారం నాడు ఆసరా పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో వెంకటలక్ష్మీ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమానికి లబ్దిదారులతో పాటుగా ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు. మండల వ్యాప్తంగా 750 మంది లబ్దిదారులు ఉండగా వృద్ధాప్య పెన్షన్లు 476, వితంతు పెన్షన్లు 189, వికలాంగులు 87, కల్లుగీత కార్మికులు ఇద్దరు, ఒంటరి మహిళలు ఐదుగురు పింఛన్లు అందజేయనున్నట్లు చెప్పారు.

## ప్రశాంతంగా జూనియర్ అసిస్టెంట్ రాత పరీక్ష

సుజాతనగర్, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ రాత పరీక్ష మండల వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని మూడు సెంటర్లలో పరీక్షలు నిర్వహించగా అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన పరీక్షకు అభ్యర్థులకు గాను 1205 మంది హాజరుకాగా 195 మంది గైర్హాజరయ్యారు. ధన్వంతరి ఫార్మసీ కళాశాలలో 300 మంది అభ్యర్థులకు గాను 258 మంది హాజరుకాగా 42 మంది గైర్హాజరయ్యారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఎస్సై పండుగ తిరుపతి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సేవాలాల్ సేన ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

టేకులపల్లి, సెప్టెంబర్4 ప్రభాతవార్త:



సేవాలాల్ సేన 8వ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ పిలుపు నిచ్చారు. అదివారం మండల అధ్యక్షుడు బానోత్ నాగరాజు నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో అన్ని వర్గాలకు సమానత్వం కావాలని, రాజ్యాంగం రచించిన బడుగు మలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కుల సాధనే లక్ష్యంగా గోర్ బంజారా సంప్రదాయ సంస్కృతిని సేవాలాల్ సేన కాపాడుతు వస్తుందని అన్నారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని, గిరిజనులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ నెల 9న హైద్రాబాద్ హయత్‌నగర్‌లోని ధనుంజయ గార్డెన్ ఫంక్షన్ హాల్ జరుగు ఆవిర్భావ సభను గిరిజన మేధావులు, ప్రజలు, ప్రజాస్వామిక వాధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సేవాలాల్ సే మండల నాయకులు బాలునాయక్, అర్జునానాయక్, కిషన్‌నాయక్, రమేష్‌నాయక్, గణేష్ నాయక్, రాజానాయక్, జర్పుల భద్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభకు తరలిన నేతలు

టేకులపల్లి, సెప్టెంబర్4 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగే మూడవ మహాసభలకు టేకులపల్లి మండల సమితి ఆధ్వర్యంలో అదివారం బస్సు ద్వారా బయలుదేరారు. ఈ మహాసభలకు బయలు దేరిన వారిలో జిల్లా నాయకులు గుగులోత్ రాంచందర్, మండల సహయ కార్యదర్శి ఎజ్జు భాస్కర్, గుగులోత్ శ్రీను, వాసం భద్రయ్య, బానోత్ వీరన్న, కర్లపూడి సుందర్‌పాల్, బండి వీరభద్రం, తేజావత్ మధు, వి. సతీష్, తేజావత్ లక్ష్మణ్, మండల కార్యవర్గ సభ్యులు తదితరులు బయలుదేరి వెళ్లారు.

# ఘనంగా నిమజ్జనోత్సవాలు





అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త

వినాయక చవితి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మండపంల్లోని స్వామివార్లకి ఆదివారం నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించి అనంతరం పురవీధుల్లో ఊరేగించి నిమజ్జనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువతీ యువకులు రంగులు జల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ గణనాధునికి నిమజ్జన వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక భగత్‌సింగ్ సెంటర్‌లో, అటెండర్స్ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన మండపంల వద్ద భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో పురోహితుల ఆధ్వర్యంలో నిత్య పూజలను ఘనంగా జరిపారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అదే విధంగా గత ఐదురోజులుగా స్వామివారి సన్నిదిలో పూజలందుకున్న లడ్డూను వేలంపాట నిర్వహించగా ఆసక్తిగలవారు పోటీ పడి పాడుకున్నారు. స్థానిక రామాలయం వీధిలో ఏర్పాటు చేసిన గణనాధున్ని, వికలాంగుల కాలనీ వద్ద ఏర్పాటు చేసిన గణనాధున్ని, డ్రైవర్స్ కాలనీ వద్ద, మద్దిరావమ్మ గుడిసెంటర్‌లో ఏర్పాటు చేసిన గణనాధులను భక్తిప్రపత్తులతో వైభవోపేతంగా ఊరేగింపు నిర్వహించి అంకమ్మచెరువు వద్ద నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. అయితే యువతతో పాటు యువతులు, మహిళలు ఊరేగంపులో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. పోలీస్‌లు అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.




## సంక్షేమ పథకాలలో తెలంగాణా ముందు



అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 04, ప్రభాతవార్త

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణా ప్రభుత్వం ముందుందని స్థానిక శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావుఅన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు నూతనంగా మంజూరయిన ఆసరా పెన్షన్ స్మార్టు కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పది పంచాయతీల పరిధిలో నూతనంగా 663మంది లబ్దిదారులకు ఆసరా పెన్షన్ మంజూరయిందని, మండల వ్యాప్తంగా వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు,ఒంటరి మహిళలకు కలిపి మొత్తం 3016 మంది అబ్దిదారులకు ఆసరా సెన్షన్‌లు అందుతున్నాయన్నారు. ఇటీవలప్రకృతి వైపరిత్యాల వల్ల నష్ట పోయిన వారికి కూడా ప్రభుత్వం ఆర్ధికంగా అండగా నిలిచిందని, అర్హత కలిగిమండలంలో ఇంకా ఆసరా పెన్షన్ రానివారు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓరేవతి, తహశీల్దార్ భద్రకాళి, తెరాస మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకరరావు, యం.పి.పి లలిత, సర్పంచ్‌పద్మ, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, తెరాస అభిమానులు పాల్గొన్నారు.

# బహుమతులు అందించిన వైస్ యంపిపి దారా



**దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్4 ప్రభాతవార్త** : మండల కేంద్రంలోని బోసుబొమ్మ గణపతి విగ్రహం వద్ద శనివారం రాత్రి జరిగిన మినీ డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలలో విజేతలైన చిన్నారులకు వైస్ యంపిపి దారా మల్లికార్జున రావు, భానుమతి దంపతులు బహుమతులు అందించారు. జీడిగింజల గోడౌన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద లక్కీ కూపన్స్ డ్రాలో మొదటి బహుమతి యల్ఇడి టివిని ,( షుమారుగా 8 వేలరూపాయలు ఖరీదు) బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గణపతి ఉత్సవాలు జరుపుకోవాలంటే చాలా ఖర్చుతో కూడిన విషయం అన్నారు. నేటి రోజుల్లో ప్రతి వస్తువుకు ధరలు పెరిగినందున సంప్రదాయా లను పాటించడం సాధ్యపడటంలేదన్నారు. ఐనప్పటికి యువత ముందుకు వచ్చి సంప్రదాయ పండుగలను, ఉత్సవాలను చేయడంలో ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తున్నారని అన్నారు. కళాప్రద ర్శన పోటీలలో చిన్నారులు తమ ప్రతిభను కనబరచి, చక్కటి డాన్స్ చేశారన్నారు. చిన్నారులకు ఏఏ రంగాలపట్ల అసక్తి ఉందో తల్లి దండ్రులు తెలుసుకొని ప్రోత్సాహాన్ని అందిస్తే వారు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారని సూచించారు. నేడు సామాజిక మాధ్యమాలు, టివిలలో, సెల్‌ఫోన్‌లలో డాన్స్ పోటీలను చిన్నారులు గమనిస్తూనే ఉన్నారని, వారిలో కూడా పోటీ తత్వం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దారా పాపారావు దంపతులు, దారా శ్రీను, దారా శివాజీ దంపతులు, దారా ధర్మేంద్ర,లక్ష్మీ దంపతులు, దారా సత్తిపండు ఉమా దంపతులు, సింహాద్రి రవి, సాయి, దేవి, రమేష్,గాంధీ, మనికంఠ, తదితరులు ఉన్నారు.

## నాల్గొవ రోజుకు చేరిన పంచాయతీ కార్మికుల రిలే దీక్షలు



దమ్మపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

పలు డిమాండ్‌ల సాధనకై ఎఐటియుసి అనుబంధ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ చేపట్టిన రిలే దీక్షలు నాల్గొవ రోజుకు చేరుకున్నాయి. దమ్మపేటలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో ఆదివారం మండలంలోని పెద్ద గొల్లగూడెం గ్రామ పంచాయతీ వర్కర్ ్స రాముడు, లక్ష్మణరాలు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఐటియుసి మండల నాయకులు సంకుపాక ధర్మ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం గురించి కనీస వేతనం అమలు చేయాలని కోరారు. పంచాయతీ కార్మికులకు న్యాయం జరిగే వరకూ వారికోసం పోరాటం నిర్వహిస్తామని, వారికి అండగా నిలబడతామని అన్నారు.

## బాలరాజుగూడెం లో పెన్షన్ల పంపిణీ

**దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్4 ప్రభాతవార్త** : మండల పరిదిలోని బాలరాజుగూడెం పంచాయితీలో ఆసరా పెన్షన్లును సర్పంచ్ కుర్సం శ్రీనివాసరావు, కార్యదర్శి సత్యన ారాయణ రెడ్డిలు లబ్దిదారులకు అందించారు. పంచాయితీలో మొత్తం 20 మంది ధరకాస్తు చేయగా 13 మందికి మంజూరు కాగా మిగతావి 7 పెన్షన్లు రావాల్సి ఉందని సర్పంచ్ అన్నారు. 2019 లో ఇట్టి ధరఖాస్తులను చేయగా ఇప్పటికైనా మంజూరు కావడం పట్ల లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సున్నం సారప్ప, ఆశా వర్కర్స్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



## వినాయకపురంలో నిమజ్జన కార్యక్రమం

అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలోని ప్రధాన సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణనాధునికి ఆదివారం ఘనంగా నిమజ్జన మహోత్సవం జరిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు స్వామివారిని గ్రామ పురవీధుల్లో భక్తిప్రపత్తులతో బాణసంచా కాల్చుతూ, నృత్యాలు చేస్తూ, కేరింతలతో, కోలాట నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో, డిజె డ్యాన్సులతో ఊరేగింపు నిర్వహించి నిమజ్జన కార్యక్రమం జరిపారు. ప్రసాదాలు పంపిణీ చేశారు.

## తెర ముందు మోడీ... తెర వెనుక కార్పొరేట్ శక్తులు

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :

దేశంలో మోడీ పాలన తెర ముందు మోడీ.... తెర వెనుక కార్పొరేట్ శక్తులు ఆడించినట్లు ఆడుతున్నట్లుగా ఉందని ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు విమర్శించారు. ఆదివారం దమ్మాయిగూడెం గ్రామంలో మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తూ మోడీ ప్రజాధనాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగిసూనత ప్రభుత్వ రంగ సంస్దలను తాకట్టుపెట్టి తెర ముందు మోడీ.... తెర వెనుక కార్బన్ శక్తులు ఆడిస్తున్నట్లుగా మోడీ పాలన ఉందని అన్నారు. ఒకపక్క అధిక ధరలతో పేద ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతుంటే మోడీ మాత్రం జీఎస్టీ పేరుతో పన్నులు భారాన్ని సామాన్య ప్రజలపై రుద్దుతూ వచ్చిన ధనాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా జిల్లా నాయకులు మలీదు నాగేశ్వరరావు, ఆర్ శివలింగం, పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి సీవై పుల్లయ్య, మండల కార్యదర్శి కమ్మకోమటి నాగేశ్వరరావు, నాయకలు కె సుబ్బారావు, ఆరెంపుల నాగేశ్వరరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ వెంకటేశ్వర్లు, కూసు అప్పారావు, వీరదాస్, వెంకన్న, ఉన్నం నరేష్, ఉన్నం నాగేశ్వరరావు, వీరదాస్, లాలయ్య, సొసైటీ డైరెక్టర్ కూసు ఆనందరావు, కూసు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 42వ రోజుకు చేరిన విఆర్ఏల సమ్మె

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

పలు డిమాండ్‌ల సాధనకై విఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 42వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సమ్మెశిబిరం వద్ద మనోవేదనతో శనివారం గుండెపోటుతో మరణించిన చేపల్లి విఆర్ఏ బొజ్జ వీరాస్వామి ఆత్మహత్య చేసుకొని మరణించిన నేపధ్యంలో ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని విఆర్ఏలు ఒక్క నిమిషం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మా యొక్క సమస్యలను పరిష్కరించాలని వెంటనే పే స్కేల్ జీవో విడుదల చేయాలని, ఉద్యోగ బద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏలు నాగేశ్వరావు, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మెచ్చాను కలిసిన చాంబర్‌ఆఫ్ కామర్స్ నూతన అద్యక్షుడు



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

అశ్వారావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడు సంకా ప్రసాద్ స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావును ఆదివారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలుసుకొన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ఎ న్నికల్లో ఘన విజయం సాధించిన నేపథ్యంలో దమ్మపేట మండలంలోని తాటిసుబ్బన్నగూడెంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆయనను కలుసుకొని మిఠాయిలు పంపిణీ చేశారు. కాగా మెచ్చా నూతన అధ్యక్షునికి సుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, పలువురు పేట వ్యాపారులు పాల్గొన్నారు.

# గంధం మల్లికార్జునరావు మెమోరియల్ చెస్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం



వైరా, సెప్టెంబర్04, ప్రభాతవార్త: గంధం మల్లికార్జునరావు మెమోరియల్ చెస్ చాంపియన్‌షిప్‌ను మేమున్నాము స్వచ్ఛంద సంస్థ వైరా వారు జిహెచ్ఎస్ వైరాలో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి పాఠశాల ప్రిన్సిపాల్ రంగారెడ్డి, ఎంఈవో వెంకటేశ్వర్లు, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ సీతారాములు, వైరా జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, వైరా ఎస్సై వీరప్రసాద్, జనరల్ సెక్రటరీ గంధం వరుణ్‌భార్గవ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మేమున్నాం స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొని మల్లికార్జునరావుకి నివాళులు అర్పించి చెస్ చాంపియన్‌షిప్‌ను మొదలుపెట్టారు.




## వరప్రసాదరావును సన్మానించిన పొంగులేటి



వైరా, సెప్టెంబర్04, ప్రభాతవార్త: పుడమి సాహితి వేదిక, రైట్ ఛాయిస్ అకాడమి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎ ా వ ం ి క ి పురస్కారం(ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా వృత్తిలో నిబద్ధత, పిల్లలు వృద్ధియే సర్వస్వంగా భావిస్తున్న ఉపాధ్యాయుడు వరప్రసాదరావు(యుపిఎస్ తాటిపూడి)ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనజీవి రామయ్య, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్, పుడమి సాహితి వేదిక జాతీయ అధ్యక్షులు బాలరెడ్డి, రైట్ ఛాయిస్ వేదిక మెండెం కిరణ్ కుమార్‌లు పాల్గొన్నారు.

## సుందరయ్యనగర్ మహా అన్నదానం



వైరా, సెప్టెంబర్04, ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యనగర్ నందు శ్రీసాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమాన్ని వైరా ఎస్సై శాఖమూరి వీరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై శాఖమూరి వీరప్రసాద్ మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని, గణేస్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదానం నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం ఎస్సై శాఖమూరి వీరప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత, జాలాది జ్యోతి, మాదినేని పద్మ, కొదుమూరి పద్మ, నల్లమల కల్పన, జాలాది ఉమా, ఈడుపుగంటి రత్నకుమారి, గుండ్ల కళ్యాణి, శంకరశెట్టి కృష్ణవేణి, బోగి నాగమణి, రామిశెట్టి జ్యోతి, బత్తినేని లక్ష్మీ, వెంపటి కృష్ణకుమారి, నాళ్ల మాధవి, కుదురుపాక నాగమణి, గౌలీకర్, మానస, కొంగర సుజిత, పఠాన్ నజ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పక్షమే సిపిఎం లక్ష్యం:పోతినేని



కామేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : ప్రజా పక్షమే సిపిఎం పార్టీ ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. లాల్యతండా లో నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన అజ్మీర వేదిక నాయక్ ఇటీవల అనారోగ్యానికి లోనై వైద్య సేవలు పొందారు. పార్టీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నరసింహారెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం కోసం ధరఖాస్తు చేయగా మంజూరు అయిన చెక్కును ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం అన్నారు. పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా చూసుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీకాంత్, దుగ్గి కృష్ణ, భూక్యా వీరభద్రం నాయక్, గుడ్ల వెంకటేశ్వరరావు, అంబటి శ్రీనివాసరెడ్డి, బదావత్ శ్రీను, లావుడ్యా రామా, రవి పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఋణ ప్రణాళిక ప్రకటించాలి

వైరా, సెప్టెంబర్04, ప్రభాతవార్త: ఎస్సీ కార్పొరేషన్ 2022-2023 సంవత్సరానికి సంబంధించి ఋణ ప్రణాళిక ప్రకటించాలని టిపిసిసి ఎస్సీ డిపార్ట్‌మెంట్ స్టేట్ కన్వీనర్ దర్జీ చెన్నారావు పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో 2017 నుండి 2018 ఎస్సీ కార్పొరేషన్ నిధులు మంజూరు చేయలేదని, త్రాగు విషయంపై అధికారులను అడుగుతుంటే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో పెండింగ్‌లో ఉన్నాయని సమాధానం చెబుతున్నారని అన్నారు. కావున ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలని, దళిత బంధు నిధులు విడుదలైన డాక్యుమెంటేషన్ జిల్లా పాలన యంత్రాంగం చట్టవిరుద్ధంగా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం ఉన్న కాని, ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయంలో చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఋణాలు మంజూరైన దళిత లబ్దిదారులకి బ్యాంకర్స్ సిబిల్ స్కోర్ పేరుతోనే ఇబ్బంది పెడుతున్నారని, కావున ఈ విషయంలో స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. కావున ఈ యాక్షన్ ప్లాన్‌లో దళిత రైతు సోదరులకు సామూమఇక వ్యవసాయ బావులు, కరెంటు మోటార్స్, కరెంటు పోల్స్, ఇన్వెల్ బార్స్ ఉచితంగా ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్‌లో ఉన్న ఇంజనీరింగ్ వింగ్‌ని వేరే డిపార్ట్‌మెంట్‌లో విలీనం చేయడం జరిగిందని, తక్షణమే వీటిని అమలు చేయాలని కోరారు. లేనియెడల దళితబంధు పథకంపై దళితులు విశ్వసించే పరిస్థితిలో లేరని అన్నారు. అనంతరం ఈ విషయాల గురించి తెలంగాణ రాష్ట్ర మున్సిపాల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ ఐటి శాఖమంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావుకి వినతిపత్రం సమర్పించారు.

## ఊటుకూరులో మహా అన్నదానం



కామేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త: కామేపల్లి మండలం ఊటుకూరు నెహ్రూ సెంటర్ గణేష్ మండపం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తుళ్లూరి సుధీర్, ఆనంద్ సహకారంతో సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. తొలుత గణేషునికి భక్తులు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాలతో గ్రామంలో పండుగ వాతావరణంతోపాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

## అన్నదానం ప్రారంభించిన ఎంపీపి



కూసుమంచి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త మండలంలోని రాజుపేట గ్రామంలో కల్లూరిగూడెం సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు నివాసం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద రాజుపేట గ్రామసర్పంచ్ వాసంశెట్టి అరుణ, ఎంపీటీసీ మోదుగు వీరభద్రం, గ్రామ నాయకులు, ప్రజల ఆధ్వర్యంలో వినాయకుడి పూజను నిర్వహించారు. అనంతరం గ్రామస్థులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపిపి బాణోత్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలితో ఉన్నవాడికి పట్టెడు అన్నం పెట్టడం చాలా మంచి కార్యక్రమమని అందులో భాగంగానే పండుగలకు, పర్వదినాలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారని ఆకలితో ఉన్నవాడికి అన్నం పెడితే భగవంతుడు అనుగ్రహిస్తాడని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కారేపల్లి క్రాస్‌రోడ్‌లో వినాయక పూజలు

కారేపల్లి, సెప్టెంబర్ 4, ప్రబాతవార్త కారేపల్లి క్రాస్‌రోడ్ వద్ద ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రులలో బాగంగా ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్తానిక గ్రామస్తులు లక్ష్మీనారాయణ, నాగయ్య, నాగరాజు, రాజేంద్రప్రసాద్, లక్ష్మీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విఆర్ఎ ఆత్మహత్య

కారేపల్లి, సెప్టెంబర్ 4, ప్రబాతవార్త కామారెడ్డి జిల్లా ఎల్లంపల్లి నియోజకవర్గం డిచ్‌పల్లికి చెందిన విఆర్ఎ అశోక్ ఆత్మహత్యకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని సింగరేణి మండల విఆర్ఎ సంఘ అద్యక్షులు కొండబోయిన జ్యోతిబసు అన్నారు. ఎంఆర్ఓ కార్యాలయం సమీపంలో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారంకు 42 రోజులు కావస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం విచారకరమన్నారు తీవ్ర మనస్తాపానికి గురైన విఆర్ఎ అశోక్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి ప్రబుత్వం రూ. 30లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బి బాలరాజు, చెవుల శ్రీను, వెంకన్న, వెంకటేష్, విజయ్, కళావతి, సుజాత, నీలావతి, మనోజ్, నాగరాజు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ్మినేని



కారేపల్లి, సెప్టెంబర్ 4, ప్రబాతవార్త ఎ ౖరబోడుకు చెందిన మాణిక్యారం సొసైటీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఆదివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పరామర్శించారు క్రమశిక్షణ గల వెంకటేశ్వర్లు మృతి తీరని లోటు అన్నారు. రైతుల సమస్య, కూలీ రేట్లు, జీతగాళ్ల సమస్యలపై అనేక పోరాటాల్లో ముందున్నారని అన్నారు. తమ్మినేని కారేపల్లిలో రావూరి లక్ష్మీభాయి సంస్మరణకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుమారులు రావూరి వెంకటేశ్వర్లు, బాలకిష్ణ, కిషన్‌రావులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాలలో పోతినేని సుదర్శనరావు, మన్నేపల్లి సుబ్బారావు, నున్నా నాగేశ్వరరావు, బండి రమేష్, భూక్యా వీరభద్రం, కొండబోయిన నాగేశ్వరరావు, కె పుల్లయ్య, కె నరేంద్ర, భిక్షం, ఎంపిటిసి వడ్డె అజయ్‌బాబు, ఎర్రబోడు సర్పంచ్ కురసం సత్యనారాయణ, వజ్జా రామారావు, దేవప్రకాష్, పి కొండయ్య, కె సీతారాములు, కె శ్రీను, ఎన్ ఏకాంబరం పాల్గొన్నారు.

## అన్నదానం ప్రారంభించిన ఎస్సై



వైరా, సెప్టెంబర్04, ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాల్గో వార్డులోని 7వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శ్రీవరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఫిషరీస్ కాలనీలోని నిర్ణయించిన పూజా కార్యక్రమంలో పాల్గొని మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎస్సై వీరప్రసాద్, మున్సిపాల్ చైర్మన్ జైపాల్ వారిద్దరి చేతుల మీదుగా మహా అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు షేక్ బీబా సాహెబ్, మాలోత్ ప్రసాద్, ఖమ్మం మీరా, ఉద్దండు, తాతా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా పాస్టేట్ నందు ప్రత్యేక ప్రార్ధనలు



వైరా, సెప్టెంబర్04, ప్రభాతవార్త: వైరా పాస్ట్రేట్ నందు ఆదివారం పరిశుద్ధ సమభక్త ఆరాధనలో పాల్గొన్న డోర్నకల్ డయాసిస్ అధ్యక్ష, మండల పీఠాధిపతి రైట్ రెవరెండ్ డాక్టర్ కె.పద్మారావు బిషప్, కె.విజయకుమారి తల్లి సంఘ కార్యక్రమంలో విశ్వాసులకు దైవ దీవెనలు, ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గురువులు రెవరెండ్ పి.జాన్, బాబురావు, ఎన్ఎస్‌పి గ్రూప్ చైర్మన్, ఆయా అనుబంధ పాస్టర్‌లు, స్థానిక విశ్వాసులు పాల్గొన్నారు.

# ధర్మాన్ని విస్మరిస్తే అరాచకాలు విస్తృతం

## ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త సత్య రవి కుమార్





**సత్తుపల్లి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:** గణపతి నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా సత్తుపల్లి శివారులో ఏర్పాటు చేసినటువంటి ప్రసన్న గణపతి క్షేత్రం (మన గుడి) లో జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా ముఖ్య అతిధిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సత్య కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఎక్కడ అధ్యాత్మికత ఉంటుందో అక్కడ నేర ప్రవృత్తి తక్కువుగా ఉంటుందని భారత దర్శన్ కార్యక్రమం ద్వారా సమాజంలో విద్యార్థులకు, యువతకు దేశ భక్తిని బోధిస్తున్న ఆధ్యాత్మికవేత్త తనికళ్ల సత్య రవికుమార్ అన్నారు. ధర్మాన్ని విస్మరిస్తే అరాచకాలు పెరుగుతాయని మన దేశాన్ని జాతిని కాపాడుకోకపోతే దేశ ద్రోహులుగా మిగిలిపోతారని ఆయన హెచ్చరించారు. దేశ హితం కోసం, దర్మం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని దేశం కోసం, ధర్మం కోసం స్వతంత్రోధ్యమం సమయంలో భారతీయుల మధ్య ఆత్మీయతను, ఐక్యతను పెంపొందించేందుకు బాల గంగాధర్‌తికల్ ప్రోత్సాహంతో దేశ వ్యాప్తంగా గణపతిఇ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కావడం అభినందనీయమని సత్య రవి కుమార్ అన్నారు. ధర్మాన్ని కాపాడటం మనందరి కర్తవ్యం కావాలని, నేటి తరానికి దేశ భక్తి, నైతిక విలువలు పెంపొందించాలంటే వారికి రామాయణం, భగద్గీత వంటి గ్రంథాల సారంశం తెలియజేయాలని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఆయన సూచించారు. దేశం కోసం అశువులు బాసిన అమరుల చరిత్రలు చదివాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ప్రసన్న గణపతి దేవాలయం ఒక శరణాలయంగా మారేందుకు ఇక్కడ నిరంతం భక్తులు తపిస్తున్న తీరును ఆయన అభినందించారు. ప్రసన్న గణపతి క్షేత్రానికి ముఖ్య అతిధిగా వచ్చిన ఆధ్యాత్మిక వేత్త తనికళ్ల సత్య రవికుమార్‌ను ప్రసన్నగణపతి ఉత్సవ కమిటీ వ్యవస్థాపకులు కొత్తూరు ప్రభాకర్‌రావు, ఉత్సవ కమిటీ బాధ్యులు కూసంపూడి శ్రీనివాసరావు (శిరి జ్యుయలరీ), కమిటీ ఆర్గనైజర్ పసుపులేటి నాగేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కమిటీ బాధ్యులు ఆయనకు ప్రత్యేక స్వాగతం పలికి స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గీతాంజలి పాఠశాల యాజమాన్యం చీకటి శ్రీనివాసరావు, సుభద్ర, డాన్స్ మాస్టర్ అజయ్ ల ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించి సాంస్కృతి నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# గణపతి మండపాలను దర్శించుకున్న మాజీ ఎంపీ పొంగులేటి



**సత్తుపల్లి, ౼, ప్రభాతవార్త:** గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సత్తుపల్లి పట్టణంలో మరియు పట్టణ శివారులో ఉత్సకమిటీల ఆధ్వర్యంలో ఈ ఏడాది భారీ సెట్టింగ్‌లు, రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణలతో భక్తులను అలరించే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణంలోని రామాలయంలో వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి గణపతి మండపాలను టీఆర్‌ఎస్ ప్రముఖులు, ఖమ్మం మాజీ ఎంపీ ఎంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మట్టా దయానంద్, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు కొత్తూరు ఉమా మహేశ్వరరావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, గుండు ఉమా మహేశ్వరరావు, వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు అత్తులూరి పురుషోత్తమ రావు, కమిటీ బాధ్యులు పొలిశెట్టి శివ కుమార్, తదితరులు వారికి స్వాగతం పలికారు. అనంతరం పట్టణ శివారులోని జేవీఆర్ పార్కుకు ఎదురుగా ప్రసన్న గణపతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రసన్న గణపతి క్షేత్రం (మనగుడి) లో పూజలందుకుంటున్న

గణనాధుని టీఆర్‌ఎస్ ప్రముఖులు, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టీఆర్‌ఎస్ ప్రముఖులు

డా. మట్టా దయానంద్, డీసీసీబీ మాజి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ వ్యవస్థాపకులు కొత్తూరు ప్రభాకర్, ఉత్సక కమిటీ బాధ్యులు కూసంపూడి శ్రీనివాసరావు (శిరి జ్యుయలరీ)కమిటీ ఆర్గనైజర్ పుసుపులేటి నాగేశ్వరావు, తదితరులు వారికి స్వాగతం పలికి గణేష్ మండలంలో ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందించారు.

# సండ్రను సన్మానించిన నూతనకల్లు సర్పంచ్





**తల్లాడ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** మండల పరిధిలోని నూతన్‌కల్లులో ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్యను సర్పంచ్ తూము శ్రీనివాసరావు సన్మానించారు. ఆదివారం గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గొర్లగూడెం, నూతన్‌కల్లు గ్రామాలకు హాజరైన సండ్ర పూజా కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్‌చైర్మన్ రాయల శేషగిరిరావు, దొడ్డా శ్రీను, దూపాటి భద్రరాజు, రెడ్డం వీరమోహనరెడ్డి, డి వెంకట్‌లాల్, తూము వీరభద్రరావు, నాయుడు శ్రీను, శెట్టిపల్లి లక్ష్మణరావు, నల్లగొర్ల కిష్టయ్య, కేతినేని చలపతి, మువ్వా మురళీధర్‌రావు పాల్గొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వం గణేష్ ఉత్సవాలు : సండ్ర



**సత్తుపల్లి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రుల ఉత్సవాలు హిందూ సాంప్రదాయాలకు ప్రతీకగా భిన్నత్వంలో ఏకత్వంగా కుల, మతాలకు అతీయుతంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు జరుపుకుంటారని, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని మసీదు రోడ్డులో కొలువుదీరిన గణనాధుని ఆదివారం ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా హిందువులు వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్దలతో కుల మతాలకు అతీయుతంగా ఈ ఉత్సవాలు జరుపుకుంటారని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈ ఏడాది ఈ ఉత్సవాలు ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో గణనాధులను పూజించుకొని సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా హాహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జెడ్పిటీసీ కూసంపూడి రామారావు, కౌన్సిలర్ మట్టా ప్రసాద్, మల్లూరు పద్మావతి అంకం రాజు, వీరపనేని రాధిక బాబి, షేక్. చాంద్‌పాషా, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, మండల టీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, వార్డు అధ్యక్షులు మిద్దె శ్రీను, నవ్య శ్రీను, శేఖర్, క్రాంతి, పండు, గౌసుద్దీన్, గోపి, తదితరులు పాల్గొన్నారు.




## హమాలి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు



**తల్లాడ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ పెడరేషన (ఐఎఫ్‌టియు అనుబంధం) తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభ 300 మంది ప్రతినిధులతో జరిగింది. ఈ సభల్లో తల్లడ మండలం మల్లారంకు చెందిన డి శ్రీనివాసరావును తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎగుమతులు దిగుమతులు చేసే సమారు 4లక్షల మంది హమాలీ కార్మికులు ఎలాంటి చట్టబద్దమైన హక్కులు లేకపోవడం వల్ల ఎంతో నష్టపోతున్నారని శ్రమ దోపిడికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పని భద్రతతో కూడిన సమగ్ర చట్టం ఏర్పాటుచేయాలని, ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని కోరారు ఈ మహాసభల్లో తల్లాడ మండలానికి చెందిన దారావతు రమణ, షేక్ పఠాన్, నాగుల్ మీరాను రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు.

## డిజె ద్వారా వివాదాలకు తావు ఇవ్వవద్దు: సిఐ



**తల్లాడ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** భక్తి పారవశ్యంతో జరుపుకునే వినాయక చవితి పండుగను రాజకీయ అవసరాలకు వాడుకోవద్దని. డిజె నిర్వాహకులు అత్యాశతో గ్రామంలో ఘర్షణలకు తావివ్వకుండా ఉండాలని వైరా సిఐ టి సురేష్ విజ్ఞప్తి చేసారు. స్తానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో డిజె నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పండుగలను రాజకీయాలకు వాడితే చట్టం తన పని చేసుకపోతుందని సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వినాయక నిమజ్జన కమిటి నిర్వాహకులు అనుసరించాలని విజ్ఞప్తి చేసారు. ఒకప్పటి పండుగకు ఇప్పటికి తేడాలు వస్తున్నాయని అనుకోకుండా అవాంచనీయ సంఘటనలు జరిగితే చదువుకుంటున్న యువత నష్టం జరుగుతుందని తద్వారా వర్గవైషమ్యాలు పెరుగుతాయన్నారు ప్రతి ఒక్కరు వినాయక విగ్రహం ఏర్పాటు నుండి నిమజ్జనం వరకు ప్రభుత్వ నిబందనలు పాటించాలని గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని డిజె నిర్వాహకులు డిజెలు ఇచ్చేందుకు కమిటి నిర్వాహకుల నుండి డబ్బులు అడ్వాన్స్ తీసుకున్నట్లయితే వారికి తిరిగి చెల్లించాలని డబ్బులకు ఆశపడి డిజెలు ఇస్తే మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎస్‌ఐ పి సురేష్ మాట్లాడుతూ ఎక్కడా అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని కోరారు ట్రాన్స్‌కో ఎఇ రాజేష్ మాట్లాడుతూ మండపాలలో నాణ్యమైన విద్యుత్ తీగల ద్వారా విద్యుత్ సప్లై చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సాంబశివరావు , బాలాజీ, రంజిత్, పాల్గొన్నారు.

## విఆర్‌ఎల సమస్యలను అసెంబ్లీలో చర్చిస్తా



**తల్లాడ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** గత 40రోజుల నుండి చేస్తున్న విఆర్‌ఎల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కార్యరూపం దాల్చటం లేదని తమకు న్యాయం చేయాలని కల్లూరు తల్లాడ మండలాల గ్రామ సేవకులు ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్యకు వినతిపత్రం అందజేసారు. అసెంబ్లీ సమావేశాల్లో గ్రామసేవకులు సమస్యను చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జన్‌షరీఫ్, పటాన్ అంజాద్, కోట శ్రీను, తలారి శ్రీను, గంధం నరసింహారావు, షేక్ మొయిద్దీన్, ఖాదర్, మస్తాన్ పాల్గొన్నారు

# చిన్ననాటి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:* 1983-84 సంవత్సరంలో నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదివిన అప్పటి పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నేలకొండపల్లిలోని గౌతమ్ కాన్సెప్ట్ పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు. ఆనాటి సహచర విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఒక్కచోట చేరి ఆత్మీయతతో ఒకరినొకరు పలకరించుకున్నారు. ఆనందంతో పరస్పరం కరచాలనం చేసుకున్నారు. అప్పటి చిన్ననాటి అనుభూతులను ఒకరినొకరు పంచుకున్నారు. చాలా సంవత్సరాల తర్వాత ఒక్కచోట చేరిన ఆనాటి సహచర విద్యార్థినీ,



విద్యార్థుల అపూర్వ ఘట్టం ఆనందోత్సవాలతో సాగింది. ఈ సందర్భంగా అప్పట్లో తమకు విద్యాబోధన చేసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఆనాటి గురువులు సాధు రాధాకృష్ణమూర్తి, రాజపుత్ర కృష్ణసింగ్, గుప్తా, వల్లంచెట్ల భాస్కరరావు, జాన్సీలకు పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు శాలువాలు కప్పి మెమెంటోలను అందచేసి తమ గురు భక్తిని చాటుకున్నారు. అనంతరం, చిన్ననాటి సహచర విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కల్సి సహపంక్తి భోజనాలు చేసారు. ఈ కార్యక్రమంలో అప్పటి పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు మన్నె కృష్ణారావు, రాయపూడి శ్రీనివాసరావు, గెల్లా జనార్ధనరావు, పురాణం దివాకర్, చిలుకూరి నాగమూర్తి, బబ్బూరి శ్రీను, వేముల సురేష్, కనమర్లపూడి భద్రి, చెరుకు శ్రీను, జైరామ్‌ప్రసాదు, భవనాసి శ్రీనివాసరావు, వంగవీటి సావిత్రి, గౌరీ, సురేఖ, రబియా, పద్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో విస్తృతంగా తుమ్మల పర్యటన

*కూసుమంచి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త* మండలంలోని పలు గ్రామాల్లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటన జోరుగా సాగింది. ౨ భారీ ఎత్తున ద్విచక్రవాహనాలు, కార్ల ర్యాలీతో లోక్యాతండాలో డీఎస్పీ వడ్త్యి బాలుజాదవ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్నారు. బాలుజాదవ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుమారులకు కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని నింపారు. సంస్మరణ సభలో మాట్లాడుతూ డీఎస్పీ బాలుజాదవ్ మృతి లోక్యాతండా గ్రామానికి తీరని లోటని అన్నారు. ఆయన సాధారణ కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. తన శాయశక్తుల మేరకు పాలేరు నియోజవర్గాన్ని అభివృద్ధి చేసానని రహదారులు, సాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించటంతో ఇప్పుడు ఈ ప్రాంతంలో భూముల ధరలు 100 రెట్లు పెరిగాయన్నారు. నా హయాంలో మంజూరైన పనులు ఇంకా చాలా పెండింగ్‌లో ఉన్నాయని



వాటిని అధికారులు, పలువురు మంత్రులకు చెప్పి పూర్తి చేయిస్తానని అన్నారు. కోక్యాతండా గ్రామంలో మాజీ సర్పంచ్ పాండ్య నాయక్ నివాసం వద్ద గ్రామస్థులతో చర్చించారు. జక్కేపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెరాస నాయకుడు ఎస్వీవై రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. అనంతరం పెరికసింగారం గ్రామంలో మాజీ సీడీసీ ఛైర్మన్, తెరాస మండల నాయకుడు జూకూరి గోపాలరావు నివాసంలో తేనీటి విందులో పాల్గొన్నారు. అక్కడికి వచ్చిన స్థానిక నాయకులు, గ్రామస్తులతో అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన



వెంట సాధు రమేష్‌రెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ వడ్త్యి సెంట్రాంనాయక్, మాజీ ఎంపీపీ రామసహాయం వెంకటరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వడ్త్యి రాంచంద్రునాయక్, జొన్నలగడ్డ రవి, కూసుమంచి ఎంపిటిసి మాదాసు ఉపేందర్, మాజీ సర్పంచ్ బారీ వీరభద్రం, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బొల్లంపల్లి సుధాకర్‌రెడ్డి, గుండా దామోదర్‌రెడ్డి, కూరపాటి వేణు, కొండ మహిపాల్, మంద విష్ణు, మంద వీరబాబు, అర్వపల్లి జనార్ధన్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

*ముదిగొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :* తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం మండలంలో పర్యటించారు. గోకినేపల్లిలో మీగడ శ్రీనివాసరావు తల్లి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదర్చారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిరుమర్రిలో ఓరుగంటి నాగేశ్వరరావు తండ్రి చనిపోయినందున వారి కుటుంబాన్ని పరామర్శించి ఆత్మకు శాంతి కలగాలని చిత్రపటానికి నివాళులర్పించారు. స్దానికంగా ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద ఏర్పాటు చేసినఅన్నదానాలను ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. పొంగులేటి వెంట మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి, డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి,



ముదిగొండ జడ్పీటీసీ పసుపులేటి దుర్గా వెంకట్, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, కటికల సీతారామిరెడ్డి, శీలం వెంకట్రామిరెడ్డి, మండల నాయకులు దేవరపల్లి అనంతరెడ్డి, సర్పంచ్ లక్ష్మీ, వెంకన్న, సర్పంచ్ జక్కర్, ఉప సర్పంచ్ ఎస్‌కె పాషా, ఎంపీటీసీ మాధవి, కిరణ్, వార్డు మెంబర్ సతీష్, కొంగర శేఖర్, చావగాని వెంకట్ నాగ్ ప్రసాద్, బత్తుల వీరారెడ్డి, తోట దర్మా, పర్చా సీతారామయ్య, మట్టా దుర్గాప్రసాద్, జొనకంటి సంజీవరెడ్డి, జొనకంటి వెంకట్‌రెడ్డి,



మోర్తాల నాగార్జునరెడినడ, వాకా వెంకటేశ్వరరెడ్డి, దేవరపల్లి రాఘవరెడినడ, కురుకుంట్ల వెంకటరెడ్డి, అవసాని వెంకన్న, లంకెల బ్రహ్మారెడ్డి, రమేష్, మండల మైనార్టీ అధ్యక్షులు ఎస్‌కె జా, రామారావు, యుగందర్, కొమ్ము ఉపేందర్, రఫీ, పంజాల రాజేష్, హన్మంత రావు, రాంప్రసాద్, నాగరాజు, ఆముదాల వీరబాబు, మరికంటి కృష్ణ, ప్రేమ్‌కుమార్, వట్టికూటి సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లబిలో మహా అన్నదాన కార్యక్రమం

*ముదిగొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :* మండలంలోని వల్లబి గ్రామంలో గణేస్ కమిటీ యూత్ ఆద్వర్యంలో మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం రైతు సమన్వయ సమితి అద్యక్షుడు మండల కన్వీనర్ పోట్ల వెంకటప్రసాద్, గ్రామ సర్పంచ్ పోట్ల కృష్ణకుమారి దంపతుల చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి డైరెక్టర్ బిక్షాల దనమూర్తి, వెంకనర్సయ్య, ఉప్పలత రమణ, కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## మహిళల అభ్యున్నతికి కృషి చేసిన భద్రమ్మ

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :* సీపీఐ సీనియర్ నాయకులు చింతలపూడి కృష్ణయ్య సతీమణి భద్రమ్మ అనారోగ్యంతో ఆదివారం ఆమె స్వగృహం ఎర్రగడ్డ గ్రామంలో తుది శ్వాస విడిచారు. భర్తతో కలిసి భద్రమ్మతో మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. భద్రమ్మ మహిళల హక్కులు, వెట్టిచాకిరి కోసం అనేక ప్రజాపోరాట ఉద్యమాల్లో పాల్గొన్నారు. భద్రమ్మ మరణం పార్టీకి తీరని లోటని సీపీఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ పేర్కొన్నారు. ఆమె భౌతిక కాయానినన సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ భద్రమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, టీఆర్ఎస్ గ్రామ శాఖ అద్యక్షుడు పోలేపొంగు వెంకటేశ్వర్లు, ఇంటూరి వెంకటేశ్వరరావు, గడ్డ వీరభద్రం, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## పొంగులేటిని కలిసిన రజకులు



*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 04, (ప్రభాతరవార్త) :* మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన రజకులు మాజీ పార్లమెంటు సభ్యులు టీఆర్ఎస్ రాష్ట్రనాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావును ఖమ్మంలోని తమ నివాసంలో కలిసి పిండిప్రోలు గ్రామంలో నిర్మిస్తుననన చాకలి ఐలమ్మ కమ్యూనిటీ భవన నిర్మాణానికి సహకరించాలని కోరినట్లు రజక సంఘం నాయకులు గోగనపల్లి సత్యం, పసలాది ముత్తయ్య తెలిపారు. స్పందించిన దాతలు తమ వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రజకులంతా భవన నిర్మాణానికి సహకరించిన దాతలకు రుణపడి ఉంటామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా చాకలి ఐలమ్మ కమ్యూనిటీ హాల్ లేదనిసాయుధతెలంగాణ పోరాటంలో రజకార్లకు వ్యతిరేకంగా మహిళ అయినా ఎంత వీరోచిత పోరాటాలు చేసి చరిత్ర ఐలమ్మకు ఉందని ఆమె రజక కులంలో పుట్టినందున ఆమె పేరు మీద కమిటీ హాల్ నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు.

## సీపీఐ ర్త్రాష మహాసభలకు తరలిన నాయకులు



*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :* ప్రజల హక్కులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, హక్కుల పరిరక్షణ కోసం సీపీఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని సీపీఐ రాష్ట్ర నాయకులు మహమ్మద్ మౌలానా పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర 3వ మహాసభ ఆదివారం మండలంలోని కాకరవాయి గ్రామం నుండి కార్మికులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున సీపీఐ బహిరంగ సభకు తరలివెళ్ళారు. దంతాల బాలరాజుతో కలిసి మహమ్మద్ మౌలానా సీపీఐ జెండా ఊపి ప్రారంభించారు. బీజేపీ కబంధహస్తాల నుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఎనిననకల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో పాలకులు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంఘం అద్యక్షుడు బానోత్ రామ్మూర్తి, రావులపాటి శ్రీనివాసరావు, వార్డు సభ్యులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవాలాల్ బంజారా, ఆదివాసి గిరిజన భవన్‌లను పరిశీలించిన మంత్రి, ప్రభుత్వ విప్

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్04**

ఈనెల 17న హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సేవాలాల్ బంజారా, ఆదివాసి గిరిజన భవన్‌లను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్న నేపధ్యంలో ఆదివారం ఎస్టీఎంపీలు, ఎమ్మెల్యేలు, ఛైర్మన్లు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, నాయకులతో కలిసి రాష్ట్ర గిరిజన, స్త్రీ-శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించారు. తొలుత మంత్రి సత్యవతి రాథోడ్ క్యాంప్ కార్యాలయంలో ప్రారంభోత్సవ ఏర్పాట్లుపై సమావేశం నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదుకుంటారా ఆగం చేస్తారా

**-గోదావరి వరద బాధితుల ఆవేదన**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

అకాల వర్షాల వల్ల గోదావరి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ముంపు ప్రాంత ప్రజలు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారని వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముంపు ప్రాంత ప్రజలను సంబంధిత అధికారులు ఆదుంకుంటారా ఆగం చేస్తారా అని ప్రశ్నిస్తున్నారు. సారపాక మేజరు గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెం. 262, 214-10 కుంటలు ఫారెస్టు ఆక్రమిత మిగులు భూమిని గోదావరి వరద బాధితులకు ఇండ్ల స్థలాలు కోసం కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. మేజర్ గ్రామ పంచాయతీ సారపాకకు డంపింగ్ యార్డు స్మశాన వాటికకు కేటాయించి బాధితులు మోర పెడుతున్నారు. గోదావరి వరద వల్ల సర్వం కోల్పోయి రోడ్డున పడి 18 రోజుల నుంచి నిరాహార దీక్ష చేపడుతుంటే ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదని బాధితులు అంటున్నారు. గోదావరి ముంపు ప్రాంత ప్రజలు ఎన్నాళ్లు ఈ ఆరండ గోస పడాలని కన్నీటి పర్యంతం చేస్తున్నారు. సర్వే నెం. 262, 214-10 కుంటల భూమిని ముఖ్యమంత్రి కేసిఆర్ హామీ మేరకు సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని గోదావరి వరద బాధితులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. వరద బాధితులకు ఇండ్ల స్థలాలు కేటాయించకపోతే ఎన్ని రోజుల నిరహార దీక్షకైనా పునుకుంటామని బాధితులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సారపాక మేజర్ గ్రామపంచాయతీ ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నారు.

## నేడు మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్04ః**

ఈనెల 5న సోమవారం ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పినపాక నియోజకవర్గంలో పర్యటించను న్నారు. ఆయన ఈ పర్యటనలో భాగంగా తొలుత ఉదయం 9.00 గంటలకు మణుగూరు మండలంలో పర్యటించను న్నారు. అనంతరం ఉదయం 11.00 గంటలకు అశ్వాపురం మండలంలో, మధ్యాహ్నా 1.00గంటలకు భూర్గంపాడు మండలంలో పర్యటించి పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారని ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య ఆదివారం తెలిపారు. కావున ఆయా మండలాల్లోని టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రసవత్తరంగా పేట చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు





**93 ఓట్ల మెజార్టీతో సంకా ప్రసాద్ విజయం**

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష పదవికి గత 10రోజులుగా అడహక్ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లుచేశారు. పలు యూనియన్‌ల నుండి 301 మంది సభ్యత్వాలు పొందిన వారికి అధ్యక్ష ఎన్నికకు ఓటింగ్ అవకాశం కల్పించారు. కాగా అధ్యక్ష ఎన్నికకు సంకా ప్రసాద్, కంచర్ల భాస్కరరావుల మధ్య పోటీ ఏర్పడింది. ఇరువురు గత నాలుగు రోజులుగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఆదివారం స్థానిక గిరిజన భవన్ వద్ద చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు నిర్వహించగా పలు యూనియన్‌లకు చెందిన సభ్యులు 301 మందికి గాను 296 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఓటింగ్ అనంతరం అడహక్ కమిటీ నిర్వాహకులు కొణిజర్ల ఉమామహేశ్వరావు, శీమకుర్తి వెంకటేశ్వరావు, సిహెచ్ వెంకన్న బాబు, సమయమంతుల ఉమామహేశ్వరావు, లక్ష్మినారాయణ తదితరులు ఓట్లను లెక్కించడం జరిగింది. కాగా 3 నోటాకు ఓట్లు వేయగా, సంకా ప్రసాద్‌కు 193, కంచర్ల భాస్కర్‌రావుకు 100 ఓట్లు రావడం జరిగింది. ఈ క్రమంలో సంకా ప్రసాద్ 93ఓట్ల భారీ మెజార్టీతో భాస్కర్‌రావుకు విజయం సాధించారు. అనంతరం అడహక్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సంకా ప్రసాద్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేశారు. కాగా పలువురు ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, పలు యూనియన్‌ల సభ్యులు పాల్గొన్నారు.

## వెల్లివిరిసన మత సామరస్యం

**గణేష్ నిమజ్జన శోభాయాత్రలో ముస్లీం సోదరులు**

**ఉత్సాహ పరిచిన ఎమ్మెల్యే సండ్ర**

**సత్తుపల్లి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**



మతాలు వేరు అయినా మనమంతా ఒక్కటేనని సత్తుపల్లిలో జరిగిన గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొని నిరూపించారు ముస్లీం సోదరులు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద కొలువు తీరిన గణనాధుడు ఐదు రోజులు దిగ్విజయంగా పూజలందుకొని ఆదివారం గణేష్ నిమజ్జన శోభాయాత్రను నిర్వహించారు. ఈ శోభా యాత్రలో ముస్లీం సోదరులు పాల్గొని సొంత మంతంపై అభిమానం కలిగి ఉండటమే కాదు ఇతర మతాలను కూడా గౌరవించాలనే భావనతో శోభా యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతోపాటు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి,, మల్లూరు అంకం రాజు, టీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు వల్లభనేని పవణ్, పలువురు ముస్లీం సోదరులు ఈ గణేష్ నిమజ్జన శోభా యాత్రలో పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధికి అడ్డం పడుతున్న మావోయిస్టులు

**-ఉనికి కోసం ఆదివాసీలపై బెదిరింపులు, హత్యలు**

**-ఆదివాసీ పరాన్న జీవులుగా మారిన మావోయిస్టులు**

**-చర్ల పోలీసుస్టేషన్ హోస్ ఆఫీసర్**

**చర్ల, ప్రభాతవార్త :**

ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందకుండా మావోయిస్టులు అభివృద్ధి నిరోదకులుగా మారారని, తెలంగాణ - ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతంలోని ఆదివాసీలను వారి నిరక్షరాస్యత, పేదరికం, అమాయకత్వం ఆసరాగా తీసుకుని తుపాకులతో బెదిరిస్తూ గ్రామాలను ఆక్రమించి, అక్కడి అమాయక పేద ఆదివాసీల బతుకులను నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ ఛిద్రం చేస్తుందని చర్ల పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మావోయిస్టుల వునికి లేని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో పురోగమిస్తుండగా, టిఎస్ - సీజీ సరిహద్దు ప్రాంతంలోని సీజీ ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతం అంధకారంలో మగ్గిపోతుందని అన్నారు. తెలంగాణ అమలు అవుతున్న కేంద్ర, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వలన ప్రజల్లో గుణాత్మక మార్పు వచ్చి, తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో తెలంగాణ ఆదివాసీ ఏజెన్సీలో తెలంగాణ మావోయిస్టు పార్టీ తన ఆదరణను పూర్తిగా కోల్పోయి కేవలం ఛత్తీస్‌ఘడ్‌కి పరిమితమవుతుందని, చివరికి చాలా మంది మావోయిస్టు దళ నాయకలు, సభ్యులు, మావోయిస్టు పార్టీ పట్ల విశ్వాసం కోల్పోయి జన జీవన స్రవంతిలో కలిసి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి సహకరిస్తుంగా, కొద్దిమంది శ్రమ చేసి బతకలేని పరాన్న జీవులు దళ నాయకులకుగా, సభ్యులుగా చెలామణి అవుతూ, తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఆదివాసీలను మరింత వెనుకబాటుతనానికి గురి చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో తమ ఉనికి కోసం తెలంగాణ మావోయిస్టులు ఆదివాసీలపై బెదిరింపులు, హత్యలకు పాల్పడుతున్నారు.



ఈ క్రమంలోనే చర్ల మండలంలోని కుర్ణపల్లి గ్రామానికి చెందిన ఇర్పా రాముడు అనే అమాయక ఆదివాసీ ఉపసర్పంచ్‌ని పోలీసు ఇన్‌ఫార్మర్ అని నిందవేసి అతికిరాతకంగా మావోయిస్టులు చంపడం జరిగింది. ఆదివాసీ ఇర్ప రాముడు హత్యకి బాధ్యుడైన నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఆజాద్ అను వ్యక్తి ఇటీవల కాలంలోపార్టీలో మరియు ప్రజలలో ఆదరణ కోల్పోయి, ప్రజలెవ్వరూ ఇతన్ని నమ్మకపోవడం వలన విచక్షణ రని ఉన్మాదిలా ప్రవరిస్తున్నాడని, కొంతకాలం క్రితం సహచర దళ సభ్యురాలిపై అత్యాచారానికి పాల్పడి నైతిక విలువలు కోల్పోవడమే కాకుండా పార్టీ అగ్ర నాయకులకు తెలియకుండా వ్యాపారస్తులను, కాంట్రాక్టర్లను తనలాంటి ఆదివాసీ యేతర దళసభ్యులను బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ ప్రజల్లో మావోయిస్టు పార్టీ ప్రతిష్ట దిగజారుస్తున్నాడని ఆరోపించారు. అటు మావోయిస్టు పార్టీపై నాయకుల చేత మరియు ఆదివాసీ ప్రజలను హింసించడం బెదిరించి సభలు సమావేశాలు నిర్వహించడం, ఆదివాసీ మహిళలపై బలవంతపు లైంగిక దాడులు వంటి పనులు వల్ల ఇటు ఆదివాసీ ప్రజల చేత తిరస్కరించబడి ఆదరణ కోల్పోయడని దుయ్యబట్టారు. ఎవరూ కూడా ఇతనికి భయపడడం లేదని, డబ్బులు డిమాండ్ చేసి బెదిరిస్తూ ఎవరూ బెదరడం లేదని, మరో పక్క తన కింద పనిచేసే మధు, అరుణ, రజిత లాంటి దళ నాయకులు, చిన్న చిన్న దళ సభ్యులు కూడా ఇతన్ని పట్టించుకోకపోవడం, ఇతన్ని వ్యంగ్యంగా హేళనగా మాట్లాడుతుండడం మరియు మావోయిస్టు పార్టీ తెలంగాణ కార్యదర్శి పదవిని ఆశించి పార్టీపై నాయకులచే తిరస్కరించబడడంతో ఉన్మాదిలా మారడని అన్నారు. తన ఉనికిని చాటుకునే ప్రయత్నంలో విచక్షణ కోల్పోయి అభం - శుభం తెలియని అమాయక ఆదివాసీలపై దాడులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు.

ఆదివాసీల అభివృద్ధికి అడ్డం పడుతూ, ఏజెన్సీ ప్రాంతాన్ని మరింతగా వెనుకబతనానికి గురిచేస్తూ, ఆదివాసీలపై దాడులకు, బెదిరిపులకు, హత్యలకు పాల్పడుతున్న మావోయిస్టుల చర్యలని ప్రతి ఒక్కరు ఖండించాలని ఆదివాసీ సంఘాల వారికి ఆదివాసీ ప్రజాప్రతినిధులకు రాజకీయ నాయకులు పిలుపునిచ్చారు. ప్రజలెవ్వరూ మావోయిస్టుల బెదిరింపులకు భయపడవద్దని, మావోయిస్టులకు సహకరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.